

పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

Postal No: 3-78(D)-2026-2028

RNI APTEL 2013/54510

Published From : KURNOOL circulated at Nandyal,Srikakulam,VishakaPatanam,Vijayanagaram,East Godavari ,West Godavari, Krishna, Guntur,Prakasam, Nellore,Chittoor, Kurnool,Kadapa,Anantapuram, Hyderabad

ఎడిటర్ : ఎం. మహేష్ యాదవ్ | సంపుటి -14 | సంచిక - 328 | పేజీలు - 08 | వెల - 05/- | బుధవారం 25-11-2026



ఆలయ చరిత్రలోనే భారీ వ్యక్తిగత

విరాళం.

● తిరుమల శ్రీవారికి 121 కిలోల బంగారు ఆభరణాలు సమర్పించనున్న అజ్ఞాత భక్తుడు ● ఆలయ చరిత్రలోనే అత్యంత భారీ వ్యక్తిగత విరాళంగా నిలవనున్న కానుక ● నవంబర్ 26న సీఎం చంద్రబాబు సమక్షంలో టీటీడీకి ఆభరణాల అందజేత



2

తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి వారికి ఓ భక్తుడు ఏకంగా 121 కిలోల స్వర్ణాభరణాలను విరాళంగా సమర్పించనున్నారు. తిరుమల ఆలయ చరిత్రలోనే ఇది అత్యంత భారీ వ్యక్తిగత కానుకగా రికార్డు సృష్టించనుంది. ఈ నెల 26న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి

గోదావరి పుష్కరాలు

2027: లోగో, ట్యాగ్‌లైన్ పోటీలు ప్రారంభం

మొదటి బహుమతి విజేతకు రూ.1 లక్ష నగదు పురస్కారం

రెండు, మూడు బహుమతులకు రూ.50 వేలు, రూ.25 వేలు

ఎంట్రీలు పంపేందుకు నవంబర్ 30 వరకు గడువు

ప్లాస్టిక్ రహితంగా పుష్కరాల నిర్వహణకు ప్రణాళికలు

గోదావరి పుష్కరాలు-2027ను కుంభమేళా స్థాయిలో అత్యంత వైభవంగా నిర్వహించేందుకు తెలంగాణ ప్రభుత్వం భారీ సన్నాహాలు ప్రారంభించింది. ఇందులో భాగంగా పుష్కరాల విశిష్టతను చాటే అధికారిక లోగో.. ఆకర్షణీయమైన ట్యాగ్‌లైన్ రూపకల్పన కోసం ప్రత్యేక పోటీలను ప్రకటించింది. హైదరాబాద్ మాసబ్‌ట్యాంక్‌లోని జేఎన్ఏఎఫ్ఏ విశ్వవిద్యాలయంలో మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్‌లతో పాటు పీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు జగ్గారెడ్డి ఈ పోటీలను లాంఛనంగా ప్రారంభించారు. విశ్వవిద్యాలయ ప్రాంగణంలో నిర్వహించిన ప్రత్యేక వర్క్‌షాప్‌లో విద్యార్థులు, అధికారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ



పోటీల్లో గెలుపొందిన ఉత్తమ డిజైనర్లకు ప్రభుత్వం ఆకర్షణీయమైన నగదు పురస్కారాలను ప్రకటించింది. మొదటి బహుమతి కింద రూ.1 లక్ష, రెండో బహుమతిగా రూ.50 వేలు, మూడో బహుమతిగా రూ.25 వేలు అందజేయనున్నారు. కళాకారులు, విద్యార్థులు, డిజైనర్లతో పాటు సాధారణ ప్రజలు సైతం ఈ పోటీల్లో పాల్గొనవచ్చు. ఆసక్తి ఉన్నవారు తమ ఎంట్రీలను ఈ నెల 30వ తేదీలోపు godavari-pushkaralutg@gmail.com అనే ఈమెయిల్‌కు పంపాల్సి ఉంటుంది.

మిగతాది 2లో

తెలంగాణ మహిళలకు

ఇందిరమ్మ చీరలు?

నవంబర్ 26న తెలంగాణలో ప్రారంభం కానున్న ఇందిరమ్మ చీరల పంపిణీ

నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేటలో పథకాన్ని ప్రారంభించనున్న సీఎం రేవంత్ రెడ్డి

రేషన్ కార్డు కలిగిన 18 ఏళ్ల పైబడిన కోటి మంది మహిళలకు లబ్ధి



రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన మహిళలకు 'ఇందిరమ్మ చీరల' పంపిణీ చేపట్టేందుకు తెలంగాణ ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. రాజ్యాంగ దినోత్సవమైన నవంబర్ 26న నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేటలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నారు. 'ఇందిరా మహిళా శక్తి' పథకంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా దాదాపు కోటి మంది మహిళలకు రామచిలుక రంగు (ప్యారెట్ గ్రీన్) చీరలను అందించనున్నారు.ఆహార భద్రత లేదా రేషన్ కార్డు కలిగిన కుటుంబాల్లోని 18 ఏళ్లకు పైబడిన మహిళలను ఈ పథకానికి లబ్ధిదారులుగా ప్రభుత్వం ఎంపిక చేసింది. ఇందులో గ్రామీణ ప్రాంతాలకు చెందిన 65 లక్షల మంది, పట్టణ ప్రాంతాలకు చెందిన 35 లక్షల మంది మహిళలు ఉన్నారు. మొత్తం కోటి చీరల్లో 6.30 మీటర్ల పొడవు కలిగిన పాలిస్టర్ చీరలు 95 లక్షలు కాగా, 9 మీటర్ల పొడవు ఉండే పాలీ-కాటన్ చీరలు 5 లక్షలు ఉన్నాయి.

మిగతాది 2లో

ప్రత్యేక విమానం డిమాండ్‌పై ఢాకా ఆగ్రహం

విమానం పంపాలన్న హసీనా డిమాండ్ పిచ్చితనమన్న ప్రాసిక్యూటర్

హసీనా అప్పగింతపై భారత్‌తోనే చర్చిస్తామన్న బంగ్లా ప్రధాని సలహాదారు

దేశంలో చెలరేగుతున్న హింసపై 60 దేశాల రాయబారులతో భేటీ

భారత పెత్తనంపై పోరాడాలంటూ ఎన్‌సీపీ నేత నహీద్ సంచలన పిలుపు

డిసెంబర్ 16న తిరిగొచ్చేందుకు హసీనా పట్టుతో సరిహద్దుల్లో ఉద్రిక్తత

మిగతాది 2లో



పంజాబ్‌లో బీజేపీ--అకాలీదళ్ మళ్లీ జోడీ

● పంజాబ్ అసెంబ్లీ ఎన్నికల కోసం బీజేపీ, అకాలీదళ్ పొత్తు ● ఎన్డీఏ భాగస్వాములుగా కలిసి పోటీ చేస్తామని అమిత్ షా ప్రకటన ● పంజాబ్‌లో డ్రగ్స్, అవినీతి నిర్మూలనే ప్రధాన లక్ష్యమని స్పష్టీకరణ ● అకాలీదళ్ తమ పాత మిత్రపక్షమని, వారి రాకతో ఎన్డీఏ పూర్తి అయ్యిందని వ్యాఖ్య

మిగతాది 2లో



నూతన ఇన్‌ఛార్జ్ ను

కలిసిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, అనిరుధ్ రెడ్డి..

బహిరంగ వ్యాఖ్యలు చేయొద్దన్న సందీప్

● బహిరంగ విమర్శలు చేయవద్దని ఇద్దరు ఎమ్మెల్యేలకు ఇన్‌ఛార్జ్ సూచన

● సమస్యలు ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకురావాలని స్పష్టీకరణ

● పార్టీ నేతలతో చర్చించిన తర్వాతే సమస్యలపై స్పందిస్తానన్న సందీప్

● నిధుల కేటాయింపు, అధికారుల అవినీతిపై ఎమ్మెల్యేల అసంతృప్తి



తెలంగాణలో సొంత ప్రభుత్వంపై బహిరంగంగా అసంతృప్తి గళం వినిపించిన ఇద్దరు కాంగ్రెస్ శాసనసభ్యులు పార్టీ అధిష్ఠానం ఆదేశాల మేరకు ఏఐసీసీ నూతన ఇన్‌ఛార్జ్ బి.ఎం. సందీప్‌తో నిన్న రాత్రి వేర్వేరుగా సమావేశమయ్యారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ఇద్దరూ సందీప్‌ను కలిసి ఇటీవల తాము చేసిన

మిగతాది 2లో



2

నవంబర్ 25న పాదయాత్ర

ప్రారంభం.

హైదరాబాద్‌లో రేపటి నుంచి మూడు రోజుల పాటు 'నషా ముక్త భారత్' పాదయాత్ర

అంబర్‌పేట్ నుంచి జూబ్లీహిల్స్ వరకు 30 కిలోమీటర్ల మేర సాగనున్న ప్రచార ర్యాలీ

డ్రగ్స్ బారినపడి యువత భవిష్యత్తు నాశనం కావద్దన్న కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

గల్లంతైన ఆరుగురు మత్స్యకారుల కోసం

ముమ్మర గాలింపు.

- కోస్ట్‌గార్డ్, నౌకాదళ అధికారులతో నిరంతర సమన్వయం

● తుఫాను ప్రభావంతో బోటు దారి తప్పి ఉండొచ్చని అంచనా.. బంగ్లాదేశ్, మయన్మార్ దేశాలకు సమాచారం ● మత్స్యకారులను సురక్షితంగా తీసుకువచ్చేందుకు అన్ని చర్యలు ● కుటుంబ సభ్యులు అధైర్యపడవద్దు.. ప్రభుత్వం అండగా ఉంటుంది ● రాష్ట్ర వ్యవసాయ, మత్స్యశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు భరోసా



అమరావతి, నవంబర్ 24: కాకినాడ జిల్లా ఉప్పాడలోని సుబ్బంపేట గ్రామానికి చెందిన ఆరుగురు మత్స్యకారులు సముద్రంలో గల్లంతైన ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని వ్యవసాయ, మత్స్యశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. వారి ఆచూకీ కనుగొనేందుకు భారత నౌకాదళం, కోస్ట్‌గార్డ్ అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ గాలింపు చర్యలను ముమ్మరం చేసినట్లు వెల్లడించారు. బాధిత కుటుంబాలు అధైర్యపడవద్దని,

మిగతాది 2లో

డిసెంబర్ 7--9 వరకు ఇన్వెస్ట్ తెలంగాణ సమ్మిట్

☛ భారత్ ఫ్యూచర్ సిటీలో సమ్మిట్ ఏర్పాట్లను పరిశీలించిన శ్రీధర్ బాబు

☛ డిసెంబర్ 7 నుంచి 9 వరకు జరగనున్న ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ 2026

☛ సమ్మిట్ పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అధికారులకు మంత్రి ఆదేశం

హైదరాబాద్ శివారులోని భారత్ ఫ్యూచర్ సిటీలో త్వరలో జరగనున్న 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ 2026' ఏర్పాట్లను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఈరోజు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా వేదిక నిర్మాణం, ఎక్స్‌పో జోన్, భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ నిర్వహణ, అతిథుల వసతి తదితర అంశాలపై అధికారులతో కలిసి సమీక్ష నిర్వహించారు. సమ్మిట్ ఏర్పాట్లను వేగవంతం చేసి, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... తెలంగాణ బ్రాండ్ ఇమేజ్ మరింత పెరిగేలా గ్లోబల్ సమ్మిట్‌ను

2



120 సీట్లు అడిగితే 26 సీట్లిస్తారా?

యూపీలో కాంగ్రెస్‌కు 26 సీట్లు ఆఫర్ చేసిన సమాజ్‌వాదీ పార్టీ

విషయాన్ని స్వయంగా మీడియాకు వెల్లడించిన ఎస్పీ ఎంపీ రాజీవ్ రాయ్

మొదట 181 సీట్లు కోరి, ఆపై 100-120కి తగ్గిన కాంగ్రెస్

సీట్ల సంఖ్య కంటే గెలుపు గుర్రాలే ముఖ్యమంటున్న అఖిలేష్

ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల సీట్ల సర్దుబాటు వ్యవహారంలో సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) కాంగ్రెస్‌కు ఊహించని షాక్ ఇచ్చింది. 'ఇండియా' కూటమిలో భాగంగా కాంగ్రెస్‌కు కేవలం 26 స్థానాలు మాత్రమే ఇవ్వాలని అఖిలేష్ యాదవ్ పార్టీ ప్రతిపాదించింది. రెండో విడత సీట్ల చర్చలకు ముందు

మిగతాది 2లో



నూతన ఇన్‌ఛార్జ్ ను కలిసిన

కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, అనిరుధ్ రెడ్డి.. బహిరంగ వ్యాఖ్యలు చేయొద్దన్న సందీప్

జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ఇద్దరూ సందీప్‌ను కలిసి ఇటీవల తాము చేసిన వ్యాఖ్యలకు సంబంధించి వివరణ ఇచ్చినట్లు తెలిసింది.

ఈ సందర్భంగా ఏఐసీసీ ఇన్‌ఛార్జ్ ఎమ్మెల్యేలకు కీలక సూచనలు చేశారు. తమ అభిప్రాయాలను, అభ్యంతరాలను బహిరంగంగా వ్యక్తం చేయడం సరికాదని ఆయన హితవు పలికారు. ప్రభుత్వ పనితీరుపై గానీ, ఇతర విషయాలపై గానీ ఎలాంటి సమస్యలు, ఇబ్బందులు ఉన్నా నేరుగా తన వద్దకు వచ్చి చెప్పుకోవచ్చని ఎమ్మెల్యేలకు స్పష్టం చేశారు. రాష్ట్రంలోని సమగ్ర పరిస్థితులను అధ్యయనం చేసి, పార్టీలోని ఇతర నాయకులందరితోనూ చర్చించిన అనంతరమే ఎమ్మెల్యేల అంశాలపై స్పందిస్తానని సందీప్ గతంలోనే పేర్కొన్నారు.ఈ భేటీకి ముందే ఏఐసీసీ ఇన్‌ఛార్జ్ సందీప్.. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, టీపీసీసీ క్రమశిక్షణా కమిటీ చైర్మన్ మల్లు రవితో చర్చలు జరిపారు. రాజగోపాల్ రెడ్డి శ్రుతిమించి వ్యవహరించారని, ఆయన వ్యవహారంపై ఏఐసీసీ నిర్ణయం తీసుకుంటుందని మల్లు రవి ఇప్పటికే స్పష్టం చేశారు.డి కా గా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని లక్ష్యంగా చేనాసుకుని నిరంతరం విమర్శలు గుప్పిస్తున్న రాజగోపాల్ రెడ్డిపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని పార్టీలోని ఒక వర్గం నాయకులు నాయకత్వంపై తీవ్రంగా ఒత్తిడి తెస్తున్నారు.

గత వారం అభివృద్ధి నిధుల కేటాయింపులో తీవ్ర వివక్ష చూపుతున్నారని ఆరోపిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డిలపై రాజగోపాల్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మరోవైపు, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ప్రభుత్వ అధికారుల అవినీతి తీరుపై నేరుగా ప్రశ్నలు లేవనెత్తారు. కాంట్రాక్టర్ల నుంచి బిల్లుల క్లియరెన్స్ కోసం కొందరు అధికారులు భారీగా కమీషన్లు డిమాండ్ చేస్తున్నారని, వారి తీరు కాంగ్రెస్ ప్రభుత్వ ప్రతిష్ఠకు భంగం కలిగిస్తోందని ఆయన ఆరోపించారు.

అంతకుముందు నవంబర్ 19న సిద్దిపేటలో జరిగిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసమ్మతి ఎమ్మెల్యేలపై విమర్శలు గుప్పించారు. వారిని "పిచ్చి కుక్కలు కరిచాయని", పార్టీ శ్రేణులే వారిని "మెంటల్ ఆసుపత్రికి" తీసుకెళతారని వ్యాఖ్యానించారు.

దీనికి మరుసటి రోజే రాజగోపాల్ రెడ్డి సోషల్ మీడియా వేదికగా తీవ్రంగా బదులిచ్చారు. ఉన్నత పదవుల్లో ఉన్న నాయకులు హుందాగా మాట్లాడాలని సూచించారు. "అధికార మదంతో ఇష్టానుసారం ప్రవర్తిస్తే ప్రజలు హర్షించరని తెలుసుకోవాలి" అని ఆయన పోస్ట్ చేశారు. అదృష్టం కొద్దీ పదవులు పొంది, విచ్చలవిడిగా అవినీతికి పాల్పడుతూ, ప్రజా సంక్షేమాన్ని విస్మరించి, కక్షపూరిత పాలన సాగించే వారిని అటు తెలంగాణ ప్రజలుగానీ, ఇటు చరిత్రగానీ ఎప్పటికీ క్షమించవని విమర్శించారు. కీలక పదవుల్లో ఉన్న నాయకులకు ఆత్మపరిశీలన చేసుకునే జ్ఞానాన్ని, నిజాయతీతో పాలన సాగిస్తూ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే సద్బుద్ధిని ప్రసాదించాలని తాను అయ్యప్ప స్వామిని ప్రార్థిస్తున్నట్లు రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో ఏఐసీసీ ఇన్‌ఛార్జ్ సందీప్‌తో జరిగిన తాజా సమావేశం పార్టీ వర్గాల్లో ప్రాధాన్యత సంతరించుకుంది. ప్రస్తుతం కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అయ్యప్ప మాల ధరించి ఉన్నారు.

ప్రత్యేక విమానం డిమాండ్‌పై ఢాకా ఆగ్రహం

భారత్ నుంచి స్వదేశానికి తిరిగి వచ్చేందుకు ప్రత్యేక విమానం కావాలంటూ బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా చేసిన డిమాండ్‌పై ఢాకా ప్రభుత్వం తీవ్రస్థాయిలో విరుచుకుపడింది. ఆమె సాధారణ ప్రయాణికురాలు కాదని, కాళ్లకు చేతులకు బేడీలు వేసి కట్టుదిట్టమైన భద్రత నడుమ ఖైదీగా మాత్రమే దేశానికి తీసుకువస్తామని బంగ్లాదేశ్ విదేశాంగ శాఖ సహాయ మంత్రి హుమాయున్ కబీర్ హెచ్చరించారు. డిసెంబర్ 16 'విజయ్ దివస్' సందర్భంగా ఢిల్లీ నుంచి బంగ్లాదేశ్ బిమాన్ ఎయిర్‌లైన్స్ విమానాన్ని పంపాలని హసీనా కోరడం ఒక పిచ్చితనం అంటూ అంతర్జాతీయ నేరాల ట్రైబ్యునల్ చీఫ్ ప్రాసిక్యూటర్ ఎండీ అమీనుల్ ఇస్లాం కొట్టిపారేశారు. ఉరిశిక్ష పడిన ఓ నేరస్థురాలి కోసం ప్రభుత్వం సొంత విమానాన్ని పంపడం చరిత్రలో ఎన్నడూ జరగలేదని ఎద్దేవా చేశారు.

కోరిక వేరు, వాస్తవం వేరంటూ ఢాకాలో విదేశీ దౌత్యవేత్తల సమావేశం అనంతరం కబీర్ విలేకరులతో మాట్లాడారు. హసీనా ఒక పారిపోయిన తీవ్రవాది అని, నేరగాళ్ల అప్పగింత ఒప్పందం ప్రకారమే ఆమె రాక సాధ్యమని తేల్చిచెప్పారు.

మరోవైపు ప్రధాని సమాచార సలహాదారు జాహెద్ ఉర్ రెహమాన్ స్పందిస్తూ.. హసీనా రాకపై చర్చలు ఆమెతో కాదని, భారత్‌తో మాత్రమే ఉంటాయని స్పష్టం చేశారు. ఆమె విమానంలో వస్తుందా? కాలినడకన వస్తుందా? అనేది కాదని, తీవ్రమైన నేరస్థురాలిని ఎలా అప్పగిస్తారనే అంశంపైనే భారత్‌తో సంప్రదింపులు జరుపుతామని వెల్లడించారు. హసీనా స్వయంగా రావాలనుకుంటున్నందున అప్పగింతకు న్యాయపరమైన అడ్డంకులు ఏవీ ఉండవని పేర్కొన్నారు. హసీనా రీఎంట్రీ ప్రకటనతో బంగ్లాదేశ్‌లో ఉద్రిక్తతలు పతాకస్థాయికి చేరాయి. దేశవ్యాప్తంగా జరుగుతున్న బాంబు దాడులు, హింసాకాండ వెనుక నిషేధిత అవామీ లీగ్ శక్తులు ఉన్నాయని ప్రభుత్వం ఆరోపించింది. ఇదే అంశంపై భారత్, అమెరికా, బ్రిటన్, చైనాతో సహా దాదాపు 60 దేశాల దౌత్యవేత్తలకు విదేశాంగ శాఖ సమగ్ర వివరాలు అందించింది. మరోవైపు ఎన్‌సీపీ నేత నహీద్ ఇస్లాం బంగ్లా ప్రధాని తారిక్ రెహమాన్‌తో భేటీ అయి, భారత్‌కు వ్యతిరేకంగా అన్ని పార్టీలు ఏకం కావాలని పిలుపునిచ్చారు. హసీనా లాంటి హంతకురాలికి ఆశ్రయం ఇస్తున్నందుకు నిరసనగా భారత పెత్తనాన్ని ప్రతిఘటించాలని ఆయన వ్యాఖ్యానించారు.

గల్లంతైన ఆరుగురు మత్స్యకారుల కోసం ముమ్మర గాలింపు

సంప్రదింపులు జరుపుతూ గాలింపు చర్యలను ముమ్మరం చేసినట్లు వెల్లడించారు. బాధిత కుటుంబాలు అధైర్యపడవద్దని, మత్స్యకారులను సురక్షితంగా తిరిగి తీసుకువచ్చేందుకు ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేస్తోందని భరోసా ఇచ్చారు. సుబ్బంపేటకు చెందిన గరికాని సింహాద్రి (తండ్రి మాములు) బోటుతో పాటు మరో పడవ ఈ నెల 4న చేపల వేట కోసం ఒడిశాలోని పారాదీప్ వైపు బయలుదేరాయని మంత్రి వివరించారు. కుటుంబ సభ్యులు అందించిన సమాచారం ప్రకారం పారాదీప్‌కు సుమారు 200 కిలోమీటర్ల దూరంలోని సముద్ర జలాల్లోకి వెళ్లినట్లు తెలిపారు. రెండు బోట్లలో ఒకటి ఈ నెల 18న తిరిగి రాగా, మరొకటి రాకపోవడంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు 19న కోస్ట్‌గార్డ్ టోల్‌ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేశారన్నారు. విషయం తెలియగానే రాష్ట్ర మత్స్యశాఖ అధికారులు ఈ నెల 19వ తేదీ రాత్రే కోస్ట్‌గార్డ్‌కు లేఖ రాసి తక్షణ గాలింపు చర్యలు చేపట్టాలని కోరినట్లు మంత్రి తెలిపారు. దీంతో కాకినాడ, పారాదీప్ కోస్ట్‌గార్డ్ విభాగాలు, చెన్నైలోని మారిటైమ్ రెస్క్యూ కోఆర్డినేషన్ సెంటర్ (వీ=జజ) సమన్వయంతో అన్వేషణ ప్రారంభించాయని వివరించారు.

గల్లంతైన బోటులో సుమారు 1,500 లీటర్ల డీజిల్‌తో పాటు 30 రోజులకు సరిపడా ఆహార పదార్థాలు ఉన్నట్లు కుటుంబ సభ్యులు వెల్లడించారని మంత్రి పేర్కొన్నారు. మంగళవారం కాకినాడ కోస్ట్‌గార్డ్ నిర్వహించిన సమావేశంలో బోటు ప్రయాణించిన మార్గం, చివరిగా వెళ్లిన ప్రాంతానికి సంబంధించిన పూర్తి వివరాలను అందించాలని కుటుంబ సభ్యులను అధికారులు కోరినట్లు తెలిపారు. వారు సూచించిన సముద్ర ప్రాంతాల్లో గాలించినప్పటికీ ఇప్పటివరకు పడవ జాడ లభించలేదన్నారు. తుఫాను ప్రభావంతో బోటు దారి తప్పి ఇతర దేశాల సముద్ర జలాల వైపు కొట్టుకుపోయి ఉండే అవకాశాన్ని కూడా పరిశీలిస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. ఈ నేపథ్యంలో బంగ్లాదేశ్, మయన్మార్ దేశాలకు సైతం సమాచారం అందించినట్లు చెప్పారు. అందుబాటులో ఉన్న అన్ని మార్గాల ద్వారా అన్వేషణ కొనసాగిస్తున్నామని తెలిపారు. **గల్లంతైన మత్స్యకారుల వివరాలు:** 1. సోరాడ కొండబ్రావు 2. గుంపల ప్రకాశు 3. తిర్రి నారాయణ 4. సోరాడ చిన్న 5. మెరుగు నారాయణ 6. కండల రాము బోటులో ఉన్న ఇంధనం, ఆహార నిల్వలను పరిగణనలోకి తీసుకుంటే మత్స్యకారులు క్షేమంగా ఉంటారనే ఆశాభావం ఉందని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. వారి ఆచూకీ లభించే వరకు సంబంధిత విభాగాలతో సమన్వయం కొనసాగుతుందని స్పష్టం చేశారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని, ఆరుగురినీ సురక్షితంగా స్వస్థలాలకు చేర్చేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు భరోసా ఇచ్చారు

గోదావరి పుష్కరాలు-2027: లోగో, ట్యాగ్‌లైన్ పోటీలు ప్రారంభం, బహుమతుల వివరాలివే

అనే ఈమెయిల్‌కు పంపాల్సి ఉంటుంది. తెలంగాణ సంస్కృతి, గోదావరి నది పవిత్రత, ఆధ్యాత్మిక వైభవం ఉట్టిపడేలా లోగో, ట్యాగ్‌లైన్‌లను తీర్చిదిద్దాలని నిపుణులు సూచించారు. ఎంపికైన లోగో, ట్యాగ్‌లైన్‌ను పుష్కరాల ప్రచారంలో అధికారికంగా విస్తృతంగా వినియోగించనున్నారు. పన్నెండేళ్లకు ఒకసారి వచ్చే ఈ పవిత్ర పుష్కరాలకు దేశవిదేశాల నుంచి కోట్లాది మంది భక్తులు తరలిరానున్నారు. బాసర, ధర్మపురి, కాళేశ్వరం, భద్రాచలం, కోటిలింగాల వంటి ప్రధాన పుణ్యక్షేత్రాలతో పాటు తీర ప్రాంతాల్లోని ఘాట్ల ఆధునికీకరణ, విస్తరణ పనులపై ప్రభుత్వం ఇప్పటి నుంచే కసరత్తు మొదలుపెట్టింది. రవాణా, పారిశుద్ధ్యం, భద్రతా ఏర్పాట్లను పకడ్బందీగా సమన్వయం చేస్తూ, పర్యావరణ పరిరక్షణ కోసం ప్లాస్టిక్ రహిత పుష్కరాలుగా నిర్వహించేందుకు ప్రత్యేక కార్యాచరణను రూపొందిస్తోంది.



ఆలయ చరిత్రలోనే భారీ వ్యక్తిగత విరాళం

తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి వారికి ఓ భక్తుడు ఏకంగా 121 కిలోల స్వర్ణాభరణాలను విరాళంగా సమర్పించనున్నారు. తిరుమల ఆలయ చరిత్రలోనే ఇది అత్యంత భారీ వ్యక్తిగత కానుకగా రికార్డు సృష్టించనుంది. ఈ నెల 26న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో తిరుమల తిరుపతి దేవస్థానానికి (టీటీడీ) ఈ ఆభరణాలను దాత అధికారికంగా అందజేయనున్నారు.



ఈ స్వర్ణాభరణాల విలువ మార్కెట్లో సుమారు రూ. 150 కోట్ల నుంచి రూ.160 కోట్ల వరకు ఉంటుందని అంచనా. స్వామివారి నిత్య కైంకర్యాలు, ప్రత్యేక అలంకరణలకు అనుగుణంగా 45 నుంచి 46 రకాల ఆభరణాలతో తొమ్మిది సెట్లను ప్రత్యేకంగా చేయించారు. ఇందుకోసం టీటీడీ అధికారులతో సంప్రదింపులు జరిపి, ఆగమ శాస్త్ర నిబంధనల ప్రకారం దాదాపు 15 నెలల పాటు శ్రమించి వీటిని సిద్ధం చేయించారు.

ఓ ఎన్నారై పారిశ్రామికవేత్త తాను స్థాపించిన కంపెనీ లాభాల్లో భాగంగా బంగారాన్ని వేంకటేశ్వరస్వామికి ఇవ్వాలని నిర్ణయించారు. శ్రీవారి అనుగ్రహం వల్లే వ్యాపారంలో ఈ స్థాయికి చేరుకున్నానని నమ్మిన ఆయన, తన మొక్కు ప్రకారం లాభాల్లో వాటాను స్వామివారికి బంగారు రూపంలో చెల్లించాలని నిర్ణయించుకున్నారు. అయితే, తన పేరును ఎట్టిపరిస్థితుల్లోనూ బయటకు వెల్లడించవద్దని ఆయన ముఖ్యమంత్రికి విన్నవించి అజ్ఞాతంగా ఉండిపోయారు.

ఈ అపూర్వ కానుక సమర్పణ కార్యక్రమంలో పాల్గొనేందుకు ముఖ్యమంత్రి నవంబర్ 26న తిరుమలకు రానున్నారు. స్వామివారి దర్శనం అనంతరం, రానున్న వైకుంఠ ఏకాదశి పర్వదిన ఏర్పాట్లపై టీటీడీ ఉన్నతాధికారులతో సీఎం సమీక్ష నిర్వహించనున్నారు.

డిసెంబర్ 7--9 వరకు ఇన్వెస్ట్ తెలంగాణ సమ్మిట్

. తెలంగాణ బ్రాండ్ ఇమేజ్ మరింత పెరిగేలా గ్లోబల్ సమ్మిట్‌ను నిర్వహిస్తున్నామని స్పష్టం చేశారు. అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణ పారిశ్రామిక, ఆర్థిక సామర్థ్యాన్ని చాటిచెప్పేందుకు ఈ వేదిక అత్యంత కీలకమని పేర్కొన్నారు. పనులన్నీ సకాలంలో పూర్తయ్యేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకోవాలని, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన ఆదేశించారు. భారత్ ఫ్యూచర్ సిటీలోని యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ప్రాంగణంలో డిసెంబర్ 7 నుంచి 9 వరకు ఈ సదస్సు జరగనుంది. ఈ సమ్మిట్‌కు ప్రపంచవ్యాప్తంగా సుమారు 1,500 మందికి పైగా సీఈవోలు, పెట్టుబడిదారులు, దౌత్యవేత్తలు హాజరుకానున్నారు. అలాగే డిఫెన్స్, ఫార్మా, గేమింగ్, ఏఐ వంటి కీలక రంగాల నుంచి 1,000 కంటే ఎక్కువ కంపెనీలు పాల్గొనేలా మల్టీ సెక్టార్ ఎక్స్‌పోను కూడా ఏర్పాటు చేస్తున్నారు. భద్రతా పరంగా ఫేషియల్ రికగ్నిషన్ వంటి అత్యాధునిక సాంకేతికతను వినియోగిస్తూ పటిష్ఠ ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ సదస్సును ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనుంది.

నవంబర్ 25న పాదయాత్ర ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి)

దేశ యువతను పెనుభూతంలా వేధిస్తున్న డ్రగ్స్ మహమ్మారిని తరిమికొట్టేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణతో ముందుకెళుతోంది. ప్రధానమంత్రి మోదీ పిలుపు మేరకు హైదరాబాద్ నగరంలో రేపటి (నవంబర్ 25) నుంచి మూడు రోజుల పాటు 'నషా ముక్త భారత్' పాదయాత్ర నిర్వహించనున్నట్లు కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి వెల్లడించారు. 'హైదరాబాద్ వాక్స్ ఫర్ నషా ముక్త భారత్' పేరిట చేపట్టే ఈ యాత్ర రేపు అంబర్‌పేట్‌లో ప్రారంభమై, నవంబర్ 27న జూబ్లీహిల్స్‌లో ముగుస్తుంది. సుమారు 30 కిలోమీటర్ల మేర నగరంలోని ప్రముఖ కూడళ్ల మీదుగా ఈ పాదయాత్ర కొనసాగనుంది. కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న 'నషా ముక్త భారత్ అభియాన్'లో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ, ప్రస్తుతం దేశ యువతను వేధిస్తున్న సవాళ్లలో డ్రగ్స్ అతి ప్రధానమైనదని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే చాలామంది యువత మత్తుపదార్థాల బారినపడి తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని తెలిపారు. డ్రగ్స్ మహమ్మారి కారణంగా పంజాబ్ రాష్ట్రం పూర్తిగా నిర్వీర్యమైపోయిందని, అటువంటి పరిస్థితి ఇతర రాష్ట్రాలకు రాకూడదనే ఉద్దేశంతో ప్రధాని మోదీ 'నషా ముక్త్ భారత్' కోసం పనిచేయాలని నిర్ణయించారని ఆయన వివరించారు. డ్రగ్స్ వల్ల కుటుంబాలు విచ్ఛిన్నమవుతున్నాయని అన్నారు. 2029 నాటికి దేశాన్ని మత్తుపదార్థాలు లేని సమాజంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ మహమ్మారిపై సాగే పోరాటంలో ప్రజలంతా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ పాదయాత్రకు సినీ ప్రముఖులు చిరంజీవి, నాగార్జున, వెంకటేశ్, ప్రభాస్‌లతో పాటు పలువురు క్రీడాకారులు, పారిశ్రామికవేత్తలు ఇప్పటికే తమ పూర్తి మద్దతు ప్రకటించినట్లు కేంద్రమంత్రి తెలిపారు.

తెలంగాణ మహిళలకు ఇందిరమ్మ చీరలు?

(మొదటి పేజీ తరువాయి)



స్థానిక చేనేత రంగాన్ని ప్రోత్సహించడంతో పాటు సిరిసిల్ల తదితర ప్రాంతాల్లోని నేత కార్మికులకు చేతినిండా పని కల్పించే ఉద్దేశంతో ఈ చీరల తయారీ బాధ్యతలను వారికి అప్పగించారు. ఈ పంపిణీ ప్రక్రియను అత్యంత పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రత్యేక మొబైల్ యాప్‌ను వినియోగిస్తున్నారు. అర్హులైన మహిళలు తమ గ్రామాలు, వార్డుల్లోని పంపిణీ కేంద్రాల వద్ద రేషన్ కార్డు, ఆధార్ వివరాలను సమర్పించి చీరలను తీసుకోవచ్చు. వాస్తవానికి ఈ కార్యక్రమాన్ని నవంబర్ 19న ప్రారంభించాలని తొలుత నిర్ణయించినప్పటికీ, అనివార్య కారణాలతో నవంబర్ 26కు రీషెడ్యూల్ చేశారు. జిల్లా కలెక్టర్లు, జిల్లాల ఇన్‌ఛార్జ్ మంత్రుల పర్యవేక్షణలో ఈ పంపిణీ ప్రక్రియ రాష్ట్రవ్యాప్తంగా కొనసాగనుంది.

పంజాబ్‌లో బీజేపీ--అకాలీదళ్ మళ్లీ జోడీ

(మొదటి పేజీ తరువాయి)

పంజాబ్ రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. సుదీర్ఘకాలం మిత్రపక్షాలుగా ఉండి మధ్యలో విడిపోయిన భారతీయ జనతా పార్టీ (బీజేపీ), శిరోమణి అకాలీదళ్ (ఎస్ఏడీ) మళ్లీ చేతులు కలిపాయి. 2027 పంజాబ్ అసెంబ్లీ ఎన్నికల్లో కలిసి పోటీ చేయాలని నిర్ణయించుకున్నాయి. నేడు గురునానక్ జయంతిని పురస్కరించుకుని ఢిల్లీలోని బీజేపీ ప్రధాన కార్యాలయంలో ఈ పొత్తును అధికారికంగా ప్రకటించారు. ఈ రోజు నుంచి అకాలీదళ్, జాతీయ ప్రజాస్వామ్య కూటమి (ఎన్డీఏ)లో అధికారిక భాగస్వామిగా ఉంటుందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా వెల్లడించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అమిత్ షా, అకాలీదళ్ అధినేత సుఖ్బీర్ సింగ్ బాదల్, బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ పాల్గొన్నారు. అమిత్ షా మాట్లాడుతూ.. "అకాలీదళ్ బీజేపీకి అత్యంత పాత మిత్రపక్షం. ప్రకాశ్ సింగ్ బాదల్ నాయకత్వంలో మేం ఎన్నో ఎన్నికల్లో కలిసి పోటీ చేశాం. మా బంధం మధ్యలో తెగిపోయినా, ఈ రోజు మళ్లీ పునరుద్ధరించబడుతుండటం చాలా సంతోషంగా ఉంది. అకాలీదళ్ రాకతో ఎన్డీఏ కూటమి పూర్తయింది" అని అన్నారు. ప్రధాని మోదీ, మాజీ ప్రధాని వాజ్‌పేయి, అద్వానీ వంటి నేతలతో ప్రకాశ్ సింగ్ బాదల్‌కు ఉన్న అనుబంధాన్ని ఆయన గుర్తుచేశారు. ఈ కూటమి ప్రధాన లక్ష్యాలను అమిత్ షా స్పష్టంగా వివరించారు. "పంజాబ్‌ను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చడం, అవినీతిని సమూలంగా నిర్మూలించడం, రాష్ట్రంలో జాతీయవాద శక్తులను బలోపేతం చేయడం మా ప్రథమ కర్తవ్యాలు" అని ఆయన పేర్కొన్నారు. అంతేకాకుండా, 2029 డిసెంబర్ 31 నాటికి పంజాబ్‌లో డ్రగ్స్‌ను పూర్తిగా లేకుండా చేస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రాబోయే ఎన్నికల మేనిఫెస్టోలో పంజాబ్‌కు సంబంధించిన కీలక అంశాలపై తమ వైఖరిని స్పష్టం చేస్తామని ఇరు పార్టీల నేతలు తెలిపారు. ఈ పొత్తుతో పంజాబ్ రాజకీయ సమీకరణాలు మారే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.

120 సీట్లు అడిగితే 26 సీట్లిస్తారా?

(మొదటి పేజీ తరువాయి)

ఈ సంచలన విషయాన్ని మీడియా ముందు వెల్లడించారు. తాము ప్రస్తుతానికి 26 సీట్లను ఆఫర్ చేశామని, తదుపరి సమావేశాల్లో మరింత లోతుగా చర్చలు జరుపుతామని స్పష్టం చేశారు. 2027 యూపీ ఎన్నికల కోసం కాంగ్రెస్ పార్టీ తొలుత ఏకంగా 181 స్థానాలు కావాలని డిమాండ్ చేసింది. అయితే ఎస్పీ నుంచి ప్రతిఘటన ఎదురుకావడంతో వెనక్కి తగ్గి, సోమవారం ఢిల్లీలో జరిగిన తొలి సమావేశంలో 100 నుంచి 120 స్థానాల జాబితాను సమర్పించింది. సుమారు 70 నుంచి 80 సీట్లను వదులుకుంటూ కాంగ్రెస్ పట్టు తగ్గించినప్పటికీ.. ఎస్పీ మాత్రం కేవలం 26 స్థానాలకే పరిమితం చేయడం కూటమిలో కాకరేపుతోంది. 2024 లోక్‌సభ ఎన్నికల ఫలితాలు, రాహుల్ గాంధీ జాతీయ ఇమేజ్‌ను బట్టి తమకు ఎక్కువ స్థానాలు దక్కాలని హస్తం నేతలు వాదిస్తున్నారు. సీట్ల సంఖ్య కంటే అభ్యర్థుల గెలుపు అవకాశాలే కూటమికి ముఖ్యమని సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ స్పష్టం చేస్తున్నారు. నియోజకవర్గాల్లో పార్టీల బలాబలాలు, ఓటర్ల నాడి ఆధారంగానే సీట్లు కేటాయించాలని భావిస్తున్నారు. కాంగ్రెస్ కంచుకోటలైన అమేథీ, రాయ్‌బరేలీతో పాటు ఎస్పీకి పట్టున్న మైన్‌పురి, ఇటావా వంటి స్థానాల్లో ఒకరికొకరు మద్దతుగా ఉండాలనే ప్రతిపాదనలు తెరపైకి వచ్చాయి. ఢిల్లీలోని కాంగ్రెస్ రాజ్యసభ ఎంపీ ప్రమోద్ తివారీ నివాసంలో జరిగిన తొలి భేటీ కేవలం 20 నిమిషాల్లోనే ముగిసింది. ఇప్పుడు రెండో విడత చర్చల్లో స్థానాల సంఖ్యపై ఇరు పార్టీలు ఎలాంటి రాజీకి వస్తాయో అన్నది ఉత్కంఠగా మారింది.



మల్లెలమ్మకు బోనాలు సమర్పణ



మహానంది, పల్లె వెలుగు మేదర సంఘం కుల దేవతగా ఆరాధించే మల్లెలమ్మకు కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించారు. మంగళవారం మహానంది మండలం గాజులపల్లె –బసాపురం గ్రామాల మధ్య వేలసిన మల్లెలమ్మ అమ్మవారికి రాష్ట్ర మేదర సంఘం అధ్యక్షుడు టంగుటూరు ఎల్లాల బాబు ఆధ్వర్యంలో బోనాలతో మహిళలు భారీ సంఖ్యలో ఊరేగింపుగా చేరుకున్నారు. కులదేవతకు విశేష పూజలు నిర్వహించి ముక్కులు చెల్లించుకున్నారు. రాష్ట్ర మేదర సంఘం అధ్యక్షుడు ఎల్లాల బాబు మాట్లాడుతూ..ప్రతి ఏటా మల్లెలమ్మకు బోనాలు సమర్పించడం తమ ఆనవాయితీగా వస్తుందని పేర్కొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం



బండి ఆత్మకూరు పల్లె వెలుగు నవంబర్ 24: బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న సంత జూటూరు గ్రామానికి సమీపంలో లింగాపురం మెట్ట వద్ద మంగళవారం మధ్యాహ్నం జరిగిన ఒక రోడ్డు ప్రమాదంలో కైప శివకృష్ణ (35) అనే వ్యక్తి దుర్మరణం చెందాడు. సంత జూటూరు గ్రామానికి చెందిన కైప శివకృష్ణ లింగాపురం పరిసరాల్లో జొన్న చేనుకు నీళ్లు పెట్టేందుకు వెళ్లాడు. మధ్యాహ్నం ద్విచక్ర వాహనంపై ఇంటికి వస్తుండగా ఆత్మకూరు నుండి నంద్యాలకు వస్తున్న ఏపీ 39 యు జి 4099 నెంబర్ గల బస్సు ద్విచక్ర వాహనంపై వస్తున్న శివకృష్ణకు తగిలిందని తెలుస్తోంది. దీంతో శివకృష్ణ ద్విచక్ర వాహనంపై నుండి కింద పడడంతో తల వెనుక భాగంలో బలంగా రక్త గాయాలు కావడంతో అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. మృతుడు శివకృష్ణకు ఒక కూతురు కొడుకు ఉన్నట్లుగా తెలుస్తోంది. ఈ సంఘటన చేసిన వెంటనే శివకృష్ణ భార్య సంఘటన స్థలానికి చేరుకొని బోరున రోదించింది ఈ సంఘటన తెలిసిన వెంటనే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ఎస్ఐ జగన్మోహన్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



చవ్వశివారెడ్డిగెలుపుకొండాపురం అభివృద్ధికి మలుపు

ప్రచారంలో దూసుకుపోతున్న టిడిపియువనేతవిద్యావంతులు చవ్వా శివారెడ్డి



దొర్నిపాడు నవంబర్ 24 పల్లె వెలుగు న్యూస్ దొర్నిపాడు మండలంలోని కొండాపురం గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థిగా పోటీలో ఉన్న టిడిపి టిడిపి యువనాయకుడువిద్యావంతుడైన చెవ్వ శివారెడ్డి గెలుపు కొండాపురం అభివృద్ధికి మలుపు అవుతుందని టిడిపి నాయకుడు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కొత్తపల్లి సురేంద్ర టిడిపి నాయకులుప్రజలుకోరుచున్నారు ,ఎన్నికల ప్రచారంలో భాగంగా చివరిరోజుఅయిన మంగళవారం శివారెడ్డి, టిడిపిపార్టీ నాయకులు కార్యకర్తలు,ప్రజలకుఅవసరమైనహామీలను ఇస్తూ ప్రచారంలో దూసుకుపోతున్నారు ఈయనకు మద్దతుగా భాగ్యనగరం గ్రామం ప్రజలు సురేంద్ర సారధ్యంలో అండదండగా ఉండి ఈయన గెలుపుకు విశేష కృషి చేస్తున్నారు, ఈ సందర్భంగా టిడిపినాయకులు కొత్తపల్లి సురేంద్ర మాట్లాడుతూ ఈ కంప్యూటర్ కాలంలో చదువుకున్న విద్యావంతులే గ్రామాల అభివృద్ధికి బాటలు వేస్తారన్నారు, శివారెడ్డికి కేటాయించిన కత్తెర గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి వేయించి అత్యధిక మెజారిటీతో గెలిపించి గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని టిడిపి నాయకులుప్రజలనుకోరుతున్నారు చెడును కత్తిరించి మంచిని పెంచడానికి మన ముందుకు వస్తున్న మన యువ నాయకుడు చెవ్వ శివారెడ్డి కత్తెర గుర్తుకు ఓట్లువేయాలనివారుకోరుతున్నారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు పాల్గొన్నారు

మిట్టపల్లె సర్పంచ్ ఏకగ్రీవ ఎన్నిక



బనగానపల్లె, నవంబర్ 24, పల్లెవెలుగు మండలంలోని మిట్టపల్లె సర్పంచ్ గా మల్లెల లావణ్య, ఉప సర్పంచ్ గా యడమకంటి శకుంతల ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం మిట్టపల్లె సర్పంచ్ అభ్యర్థులుగా పోటీ చేసిన వారు ఉపసంహరించుకోవడంతో టిడిపి మద్దతుతో పోటీ చేసిన మల్లెల లావణ్య సర్పంచుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు టిడిపి మద్దతుదారులు వార్డు మెంబర్లుగా ఎన్నిక కావడంతో యడమ కంటి శకుంతలను ఉపసర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి జయ భారతి దేవి సర్పంచ్ గా లావణ్య, ఉప సర్పంచ్ గా యడమ కంటి శకుంత ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు డిక్లరేషన్ ఫారం అందజేశారు.

పంచాయతీ ఎన్నికలలో వైయస్ఆర్పి బలపరుస్తున్న సర్పంచు

వార్డు మెంబర్లను అత్యధిక మెజార్టీతో గెలిపించండి. సిపిఐ.

☛అప్రజాస్వామ్య పద్ధతిలో పోలీసులు లను అడ్డుపెట్టుకొని ఎన్నికలలో గెలవడం కూటమి ప్రభుత్వానికి తగదు. సిపిఐ.

పల్లె వెలుగు నంద్యాల రూరల్. నంద్యాల నియోజకవర్గ పరిధిలోని స్థానిక సంస్థల ఎన్నికలలో వైయస్సార్ పార్టీ సర్పంచ్ వార్డు సభ్యులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, అప్రజా సామ్య పద్ధతిలో పోలీసులను అడ్డుపెట్టుకొని ఎన్నికలలో గెలవాలని కూటమి ప్రభుత్వానికి తగదని పెద్ద కొట్టాల గ్రామంలో వైయస్సార్ పార్టీ సర్పంచుఅభ్యర్థి శీలం మహేశ్వరి ఉంగరం గుర్తుకే ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్, సిపిఐ పట్టణ కార్యదర్శి కే ప్రసాద్, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి సోమన్న, సిపిఐ నాయకులు కలాం పిలుపునిచ్చారు. నంద్యాల మండలంలోని పెద్ద కొట్టాల, రేమాల్పురం,బిల్లాపురం గ్రామాలలో ప్రచారం జోరుగా నిర్వహించారు. నంద్యాల మండలంలోని అనేక పంచాయితీ గ్రామ అభివృద్ధి ప్రణాళికాబద్ధంగా జరగాలని, రోడ్లు, డ్రైనేజీలు, తాగునీరు వంటి మౌలిక సదుపాయాల కల్పనకు అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వాలని , ఇళ్లు లేని



ప్రాధాన్యం ఇవ్వాలని, విద్య, వైద్య రంగాల్లో మెరుగైన సదుపాయాలు అందుబాటులో ఉండాలని అన్నారు . ప్రతి డివిజన్లో ప్రజలకు ప్రాథమిక వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని, చిన్నచిన్న అనారోగ్య సమస్యలకే పేదలు దూర ప్రాంతాల్లోని పెద్ద ఆసుపత్రులకు వెళ్లాల్సిన పరిస్థితి మారాలని కోరారు . ప్రభుత్వ పాఠశాలలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పేదలకు సొంత ఇంటి కల నెరవేర్చేందుకు కృషి చేయాలని , ప్రశాంతమైన వాతావరణం, సమగ్ర అభివృద్ధి, పేదలకు న్యాయం, యువతకు ఉపాధి, మెరుగైన విద్యా వైద్య సదుపాయాల సాధన కోసం నంద్యాల మండలంలోని పలు గ్రామాలలో వైఎస్ఆర్సిపి పంచాయతీ సర్పంచు వార్డు సభ్యులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.

బరితెగించిన భూబకాసురులు.. వృద్ధుడి కారుకు నిప్పు!

● కోర్టు ఉత్తర్వులను బేఖాతరు చేస్తూ అక్రమ రహదారి నిర్మాణం.. అడ్డుకున్నందుకు కక్షసాధింపు ● గతంలోనూ ప్రాణహాని ఉందని ఫిర్యాదు చేసినా స్పందించని ఖాకీలు.. నేడు ఆస్తి ధ్వంసం! ● నలుగురిపై అనుమానం.. కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నామన్న ఉలిందకొండ ఎస్సై

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో అధికార బలం, ధన మదంతో భూబకాసురులు బరితెగించారు. న్యాయస్థానం ఉత్తర్వులను సైతం లెక్కచేయకుండా ఒక 74 ఏళ్ల విశ్రాంత ప్రభుత్వ అధికారిని మానసికంగా, ఆర్థికంగా కుంగదీసేందుకు కిరాతకానికి ఒడిగట్టారు. తోటలో నిలిపి ఉంచిన ఆయన కారుకు నిప్పంటించి బూడిద చేసిన ఘటన కర్నూలు జిల్లా ఉలిందకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో తీవ్ర కలకలం రేపుతోంది.

అసలేం జరిగింది?.. తోటలో నిలిపిన కారు దగ్ధం కర్నూలు నగరంలోని బి.క్యాంప్ ఏపీహెచ్బీ కాలనీకి చెందిన విశ్రాంత ఫారెస్ట్ రేంజ్ అధికారి కె. నసీరుద్దీన్ (74) ఈ నెల 19న బ్యాంకు పని నిమిత్తం తన టాటా జెటా (ఏపీ 21 ఏ 1440) కారులో ఉలిందకొండకు బయలుదేరారు. మార్గమధ్యంలో కల్లూరు మండలం చెట్లమల్లాపురం సమీపంలో కారులో స్వల్ప సాంకేతిక లోపం తలెత్తడంతో, భద్రత దృష్ట్యా సమీపంలోని తన మామిడి తోటలో కారును నిలిపి ఉంచారు. మరుసటి రోజు మెకానిక్ను సంప్రదించగా ఆదివారం వచ్చి గ్యారేజీకి తీసుకెళ్తానని చెప్పడంతో కారు తోటలోనే ఉండిపోయింది. ఈ క్రమంలో ఈ నెల 22వ తేదీ సాయంత్రం 6:45 గంటల సమయంలో తోటలో పనిచేసే కూలీ కె. మద్దిలేటి ఫోన్ చేసి కారు మంటల్లో కాలిపోతోందని సమాచారం అందించారు. బాధితుడు హుటాహుటిన వెళ్లి చూసేసరికి కారు పూర్తిగా కాలి బూడిదైపోయింది.

భూవివాదమే కారణమా?.. కోర్టు ఆదేశాలకు తూట్లు

ఈ దారుణం వెనుక కొంతకాలంగా నడుస్తున్న భూవివాదమే ప్రధాన కారణమని స్పష్టమవుతోంది. చెట్లమల్లాపురం సర్వే నంబర్లు 235/2, 235/3, 236/1ఖీ లలో తనకున్న భూమిలో 6.35 ఎకరాల మామిడి తోటను 2020లో విశ్రాంత ఎస్పీ ఎస్. రాజశేఖర్ రావు దంపతులకు నసీరుద్దీన్ విక్రయించారు. ఆ తర్వాత వారి నుండి పెదకోట్ల హరికృష్ణ ఈ భూమిని కొనుగోలు చేశారు. అయితే, హరికృష్ణ దంపతులు భూమిపై హక్కులు కోరుతూ వేసిన తాత్కాలిక ఇంజంక్షన్ పిటిషన్ను (ఓ.ూా. చీశీ. 215/2024) కర్నూలు కోర్టు 2025 నవంబర్ 20న కొట్టివేసింది. హైకోర్టు సైతం కింది కోర్టు ఉత్తర్వులను సమర్థించింది. అయినప్పటికీ, కోర్టు ఆదేశాలను బేఖాతరు చేస్తూ గత నెల 14న పెదకోట్ల హరికృష్ణ (ూా1), ఎన్. శ్రావణ్ (ూా2) మరికొందరు తన భూమిలోకి అక్రమంగా చొరబడి, ఫెన్సింగ్ స్తంభాలను ధ్వంసం చేసి, జేసీబీలతో కందకాలు తవ్వి అక్రమంగా రోడ్డు వేశారని బాధితుడు ఆరోపిస్తున్నారు. తన ఫామ్హౌస్ తాళాలు పగులగొట్టి వారి తాళాలు వేసుకున్నారని, అడ్డుకుంటే చంపేస్తామని బెదిరించారని నసీరుద్దీన్ కర్నూలు స్పెషల్ మొబైల్ కోర్టులో ప్రైవేట్ ఫిర్యాదు సైతం దాఖలు చేశారు.





నలుగురిపై అనుమానం.. పోలీసుల తీరుపై విమర్శలు

ఇది ప్రమాదవశాత్తు జరిగిన అగ్నిప్రమాదం కాదని, తన పొరుగు భూస్వామి పెదకోట్ల హరికృష్ణతో పాటు ఆయన వద్ద పనిచేసే అసిస్టెంట్ ఎన్. శ్రవణ్, వాచ్మెన్ కురువ బీసన్న, కూలీ షేక్షావలిలే పక్కా పథకం ప్రకారం కారుకు నిప్పంటించారని ఆదివారం (నవంబర్ 23) ఉలిందకొండ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో నసీరుద్దీన్ పేర్కొన్నారు.

గతంలోనే తనకు ప్రాణహాని ఉందని, దాడికి యత్నించారని అక్టోబర్ 17న ఉలిందకొండ పోలీసులకు, జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేసినా ఖాకీలు ఎఫ్ఐఆర్ నమోదు చేయకుండా నిర్లక్ష్యం వహించారని బాధితుడు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పోలీసుల ఉదాసీనత వల్లే దుండగులు మరింత రెచ్చిపోయి, నేడు తన కారును తగలబెట్టే స్థాయికి తెగబడ్డారని ఆయన వాపోయారు. 74 ఏళ్ల వయసులో గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్న తనకు ప్రాణరక్షణ కల్పించి, నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

పోలీసుల వివరణ:

ఈ ఘటనపై ఉలిందకొండ ఎస్సైని వివరణ కోరగా.. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని, ఘటనపై అన్ని కోణాల్లో లోతుగా విచారణ జరుపుతున్నామని తెలిపారు.

తక్కువ ఖర్చుతో ఆధునిక వైద్యం పేదలకు

అందాలన్నదే ప్రభుత్వ ధ్యేయం.

నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. తక్కువ ఖర్చుతో ఆధునిక వైద్యం పేదలకు అందాలన్నదే భారత ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, అందుకు అనుగుణంగానే భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేదల వైద్యం కోసం నిధుల కొరత లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నారని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.

మంగళవారం నంద్యాల పద్మావతి నగర్ ఆర్చీ ప్రక్కన డాక్టర్. వడ్డు. సంజీవరెడ్డి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన వి ఎస్ ఆర్ ఆర్థోపెడిక్, స్పైన్ ఆసుపత్రిని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రారంభించారు. గతంలో అత్యవసర మంచి వైద్యం కోసం హైదరాబాద్ నగరంకు వెళ్ళేవారని, ప్రస్తుతం ఆ పరిస్థితి లేదని, జిల్లా కేంద్రమైన నంద్యాశ్రీ పట్టణంలో అన్ని రకాల, అన్ని విభాగల



అనుభవం గల వైద్యులు, కార్పొరేట్ ఆసుపత్రులు అందుబాటులో ఉన్నాయని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వివరించారు. సేవాభవం గల వైద్యులు కూడా నంద్యాల లో ఉండడం పేద రోగుల అదృష్టం అన్నారు. ఏ. కోడూరు గ్రామానికి చెందిన వడ్డు. సంజీవ రెడ్డి కర్ణాటక రాష్ట్రం మణిపాల్ మెడికల్ యూనివర్సిటీలో ఎం బి బి ఎస్ చేసి, కేరళ రాష్ట్రం కోచ్చి మెడికల్ ట్రస్ట్ లో పీ జీ చేసి, మహారాష్ట్రలోని ఛత్రపతి షంబాజీ నగర్ లో ఆర్థోపెడిక్, స్పైన్ సర్జన చేసి నంద్యాలలో ఆర్థోపెడిక్, స్పైన్ ఆసుపత్రి ప్రారంభించడం ఇక్కడి రోగులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. అందుబాటులోకి ఆధునిక వైద్యం రావడం మంచి పరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల సీనియర్ డాక్టర్లు డాక్టర్ జి రవికృష్ణ, డాక్టర్. మధుసూదన్ రెడ్డి, డాక్టర్. గెలివి. సహదేవుడు. డాక్టర్. మురళీధర్, డాక్టర్. విష్ణు వర్ధన్ రెడ్డి, డాక్టర్. లీలా ప్రసాద్ యాదవ్, డాక్టర్. అనిల్ కుమార్ రెడ్డి, డాక్టర్. నర్మద, డాక్టర్. మేనక, సెంట్రల్ ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ నరహరి. విశ్వనాథ్ రెడ్డి, మాజీ ఎంపీపీ చిన్న సంజీవరెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు వడ్డు. వెంకటరెడ్డి, వడ్డు. సంజీవ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు.

● 8 మండలాల్లో 107 గ్రామ పంచాయతీలు, 975 వార్డులకు నవంబర్ 26న పోలింగ్. ● పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ముందస్తు చర్యలు. ● ఎన్నికల సన్నద్ధతపై రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠకు వివరించిన జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి.



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా నవంబర్ 26వ తేదీన నిర్వహించనున్న మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠకు వివరించారు.

మంగళవారం అమరావతిలోని రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యాలయం నుంచి రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠ జిల్లా కలెక్టర్లు, పోలీసు సూపరింటెండెంట్లు, మున్సిపల్ కమిషనర్లు, జిల్లా పంచాయతీ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల సన్నద్ధతపై సమీక్షించారు. నంద్యాల కలెక్టరేట్‌లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, జిల్లా పంచాయతీ అధికారి ఫణికుమార్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నవంబర్ 26న జరగనున్న మొదటి విడత ఎన్నికల్లో జిల్లాలోని 8 మండలాల పరిధిలో 107 గ్రామ పంచాయతీలు, 975 వార్డులకు పోలింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు అవసరమైన పోలింగ్ సిబ్బంది నియామకం, విధుల కేటాయింపు, పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాల కల్పన తదితర ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వివరించారు.

ఎన్నికల నిర్వహణలో శాంతిభద్రతలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని, పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు భద్రతా చర్యలు



చేపట్టినట్లు తెలిపారు. సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ, ఎన్నికల నియమావళి అమలుతో పాటు పోలింగ్ ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించేలా సంబంధిత అధికారులకు సూచనలు జారీ చేసినట్లు పేర్కొన్నారు. ఓటర్లు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునే విధంగా అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నామని, ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ ఎన్నికల ప్రక్రియను ప్రశాంతంగా, పారదర్శకంగా పూర్తి చేసేలా చర్యలు చేపట్టామని జిల్లా కలెక్టర్ రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌కు వివరించారు.

జిల్లా పనితీరు మెరుగుదలకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి.

● (కె.పి.ఎల్ ఎస్) కీ పర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ వివరాల నమోదులో కచ్చితత్వం ఉండాలి. ● ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలను నిర్లక్ష్యం చేయరాదు. ● పెండింగ్ ఉన్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలను నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలి: జిల్లా కలెక్టర్ రాజ కుమారి గణియా.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత సమర్థవంతంగా అందించడంతోపాటు ప్రజలకు ప్రభుత్వ శాఖలపై సానుకూల అభిప్రాయం పెంపొందించేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ రాజ కుమారి గణియా ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని ఎన్ ఐ సి హాలు నందు (కెపిఎల్ ఎస్,) కి పర్ఫామె న్స్ ఇండికేటర్స్, పాజిటివ్ పబ్లిక్ రిసెప్షన్ (పి పి పి) పి జి ఆర్ ఎస్ అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆర్డీవోలు, తాసిల్దారులు, జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు.

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత సమర్థవంతంగా అందించడంతో పాటు ప్రజలకు ప్రభుత్వ శాఖలపై సానుకూల అభిప్రాయం పెంపొందించేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. వ్యవసాయం, ఉద్యానవనం, విద్యుత్, గృహ నిర్మాణం, గ్రామీణాభివృద్ధి తదితర శాఖలకు సంబంధించి నిర్దేశించిన కీలక పనితీరు సూచికలు



(కె.పి.ఎల్ ఎస్) వివరాలను సంబంధిత పోర్టల్‌లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని తెలిపారు. ప్రతి శాఖకు కేటాయించిన లక్ష్యాలను నిర్దేశిత గడువులోగా సాధించడంతో పాటు ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో వచ్చిన అర్జీల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలనీ తెలిపారు. ప్రజల నుంచి అందే ఫిర్యాదులను అత్యంత ప్రాధాన్యతతో పరిగణించి, అర్జీదారులకు సంతృప్తికరమైన పరిష్కారం చూపాలన్నారు.. పెండింగ్‌లో ఉన్న అర్జీలను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని అన్నారు. ఫిర్యాదుల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించరాదని ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ప్రాధాన్యతగా తీసుకోవాలన్నారు.ప్రజల అభిప్రాయాలు, ప్రభుత్వ సేవలపై వారి సంతృప్తి స్థాయి జిల్లా పనితీరును అంచనా వేయడంలో కీలకమైన అంశాలని అన్నారు. క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుతున్న ప్రభుత్వ సేవల నాణ్యతను నిరంతరం పర్యవేక్షిస్తూ, ప్రజల సమస్యలకు సత్వర పరిష్కారం పురోగతి చూపాలన్నారు. అన్ని శాఖలు తమ పనితీరును గణనీయంగా మెరుగుపరచుకోవాలని, కేటాయించిన లక్ష్యాల సాధనలో వెనుకబడకుండా, శాఖల మధ్య సమన్వయం పెంపొందించుకుని ప్రజలకు మెరుగైన సేవలు అందించే దిశగా అధికారులు కృషి చేయాలని తెలిపారు.

భక్తిశ్రద్ధలతో జోగులాంబ అమ్మవారిని దర్శించుకున్న సామాజిక

కార్యకర్త గుజ్జుల గౌరీశ్వర నాయుడు

● కార్తీక పౌర్ణమి పర్వదినాన జగన్మాత జోగులాంబ సన్నిధిలో కుటుంబ సమేతంగా దీపారాధన.. ● భక్తులను చల్లగా కాపాడాలని వేడుకోలు...

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో పవిత్రమైన కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన అలంపూర్ శ్రీ జోగులాంబ అమ్మవారి ఆలయాన్ని మంగళవారం సామాజిక కార్యకర్త గుజ్జుల గౌరీశ్వర నాయుడు తన కుటుంబ సభ్యులతో కలిసి సందర్శించారు. అష్టాదశ శక్తిపీఠాలలో ఐదవ శక్తిపీఠంగా విరాజిల్లుతున్న జగన్మాత శ్రీ జోగులాంబ అమ్మవారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో సంప్రదాయబద్ధంగా దీపాలు వెలిగించి భక్తిపూర్వకంగా దీపారాధన చేశారు. ఈ సందర్భంగా అమ్మవారి కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని, ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని మనస్ఫూర్తిగా ప్రార్థించారు. హిందూ ధర్మ సంప్రదాయంలో కార్తీక మాసానికి, ముఖ్యంగా కార్తీక పౌర్ణమికి అత్యంత విశిష్టమైన ఆధ్యాత్మిక ప్రాధాన్యత ఉందని పేర్కొన్నారు. ఈ పవిత్రమైన రోజును 'దేవ దీపావళి' అని కూడా పిలుస్తారని, పరమశివుడు త్రిపురాసురులను సంహరించి లోకాలకు శాంతిని ప్రసాదించిన పవిత్రమైన రోజుగా పురాణాలు



పేర్కొంటాయని తెలిపారు. అందుకే ఈ పర్వదినాన్ని 'త్రిపురారి పౌర్ణమి' అని కూడా పిలుస్తారని వివరించారు. కార్తీక పౌర్ణమి రోజున పవిత్ర స్నానాలు ఆచరించడం, శివకేశవులను పూజించడం, ఆలయాల్లో, తులసి కోటల వద్ద దీపాలు వెలిగించడం, దీపదానం, అన్నదానం వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో పుణ్యప్రదమని భక్తుల విశ్వాసమన్నారు. దీపం వెలిగించడం అనేది కేవలం ఒక ఆచారం మాత్రమే కాదని, మనిషి జీవితంలోని అజ్ఞానమనే చీకటిని తొలగించి జ్ఞానమనే వెలుగును నింపుకోవడానికి ప్రతీక అని ఈ పవిత్ర పర్వదినం మనకు చాటిచెబుతోందన్నారు. ఈ సందర్భంగా గుజ్జుల గౌరీశ్వర నాయుడు మాట్లాడుతూ, కుటుంబ సభ్యులతో కలిసి పుణ్యక్షేత్రాలను సందర్శించి దైవదర్శనం చేసుకోవడం ఎంతో ఆనందాన్ని, మానసిక ప్రశాంతతను, ఆధ్యాత్మిక చైతన్యాన్ని అందిస్తుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ భక్తిభావంతో పాటు దయ, ధర్మం, సేవాభావం, మానవత్వాన్ని తమ జీవితాల్లో అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. కార్తీక పౌర్ణమి పవిత్ర దీపకాంతులు ప్రతి ఇంటా ఆనందాన్ని నింపాలని, జగన్మాత శ్రీ జోగులాంబ అమ్మవారి దివ్య ఆశీస్సులతో సమాజంలో సుఖశాంతులు, సౌభాగ్యం, సౌభ్రాతృత్వం వెల్లివిరియాలని ఆయన ఆకాంక్షించారు.

కులమతాలకు అతీతంగా సమానత్వ సందేశం..

కనకదాసు అడుగుజాడల్లో గజ్జహళ్లి హరే శ్రీనివాస భజన మండలి!

కులం కాదు ముఖ్యం.. గుణం ముఖ్యం! భక్తి ముందు అందరూ సమానులే!!



హోళగుంద పల్లె వెలుగు నవంబర్:24 కనకదాసు జీవనశైలి కార్యక్రమంలో భాగంగా గజ్జహళ్లి గ్రామంలో హరే శ్రీనివాస భజన మండలి సభ్యులు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. కనకదాసు చిత్రపటాన్ని చేతబూని గ్రామ వీధుల్లో భజనలు చేస్తూ భిక్షాటన చేపట్టారు.కులమతాలకు అతీతంగా మానవులంతా సమానమేనని, భక్తికి కులం, మతం, అంతస్తులనే భేదాలు లేవని కనకదాసు తన జీవితంతో చాటిచెప్పిన సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లారు. కులవివక్షకు తావులేకుండా సమానత్వం, ఐక్యత, భక్తిభావంతో సమాజం ముందుకు సాగాలని చాటిచెప్పారు.

అనారోగ్యంతో మృతి చెందిన హెడ్ కానిస్టేబుల్ కుటుంబాన్ని పరామర్శించిన జిల్లా ఎస్పీ

పల్లె వెలుగు నంద్యాల క్రైమ్. నంద్యాల పట్టణంలోని రెండవ పోలీస్ స్టేషన్‌లో విధులు



నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ రమేష్ బాబు (హెచ్ సి 720) అనారోగ్య కారణాలతో ఉదయానంద హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ నేడు ఉదయం మృతి చెందారు.

హెడ్ కానిస్టేబుల్ రమేష్ బాబు మృతి చెందిన విషయం తెలుసుకున్న జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ రైతునగరంలోని ఆయన నివాసానికి వెళ్లి భౌతికకాయానికి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, కుటుంబ పెద్దను కోల్పోవడం ఎంతో బాధాకరమని పేర్కొంటూ వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదారుస్తూ, పోలీసు కుటుంబ సంక్షేమం కోసం జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. పోలీస్ శాఖ తరపున ఏ విధమైన సహాయం అవసరమైనా తనను లేదా సంబంధిత అధికారులను నేరుగా సంప్రదించవచ్చని తెలిపారు. పోలీస్ శాఖలో పనిచేసే ప్రతి ఒక్కరి కుటుంబానికి జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని జిల్లా ఎస్పీ ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు.

ప్రతి గ్రామంలో ఉపాధి పనులు కల్పించాలి..

పాణ్యం నవంబర్ 24 పల్లె వెలుగు : గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ కూలీలకు పనుల కొరత లేకుండా అన్ని గ్రామాల్లో విస్తృతంగా పనులు కల్పించాలని దోమ ద్వామా పీడీ



సూర్యనారాయణ అధికారులను ఆదేశించారు.మంగళవారం పాణ్యం మండల పరిషత్ కార్యాలయంలో పాణ్యం,గడివేముల మండలాల ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు.ఎల్‌నినో ప్రభావంతో గ్రామాల్లో కూలీలు ఇబ్బందులు పడకుండా ఉపాధి పనులు కల్పించాలని, ప్రతి కుటుంబానికి 125 రోజుల పని దినాలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పనులకు సంబంధించి సరైన కొలతలు నమోదు చేసి కూలీలకు రోజుకు రూ.312 వేతనం అందేలా చూడాలన్నారు. మెటీరియల్ కాంపోనెంట్ కింద చేపట్టిన గోకులం షెడ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించి, లక్ష్యాలను సాధించని సిబ్బందిపై క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ సమావేశంలో ఏపీడీ సాంబశివరావు, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, ఏపీవోలు శేషన్న, వెంకటరమణ, ఈసీలు శివారెడ్డి, ఉమామహేశ్వర్, టెక్నికల్ అసిస్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

బనగానపల్లె మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా బీసీ ఇందిరా రెడ్డి ఏకగ్రీవ ఎన్నిక



బనగానపల్లె, నవంబర్ 24, పల్లెవెలుగు బనగానపల్లె మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సతీమణి బీసీ ఇందిరా రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం నామినేషన్ల విత్ డ్రా పూర్తి కావడంతో బిసి ఇందిరా రెడ్డిని సర్పంచ్ గా ఎన్నికల అధికారులు ప్రకటించారు.బనగానపల్లె మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచుగా బీసీ ఇందిరా రెడ్డి వైసీపీ మద్దతుతో అబ్దుల్ ఫైజ్ నామినేషన్లు దాఖలు చేశారు ఈనెల 21న అబ్దుల్ ఫైజ్ నామినేషన్ సక్రమంగా లేకపోవడంతో అధికారులు తిరస్కరించారు. దీంతో బిసి ఇందిరా రెడ్డి సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గ్రామ పంచాయతీ పరిధిలోని 20 వార్డుల సభ్యులు కూడా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

వసుధ ఫౌండేషన్ సేవలు అమోఘం

బనగానపల్లె, నవంబర్ 24, పల్లెవెలుగు వసుధ ఫౌండేషన్ చేస్తున్న సేవలో అమోఘమని ఆర్యవైశ్య సంఘం నంద్యాల జిల్లా అధ్యక్షులు టంగుటూరు శీనయ్య పేర్కొన్నారు



మంగళవారం పట్టణంలోని టంగుటూరి శీనయ్య కార్యాలయంలో వసుధ ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకట రామరాజు ఆర్థిక సహకారంతో నంద్యాల జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు టంగుటూరి శీనయ్య అనారోగ్యంతో బాధపడుతున్న బనగానపల్లెకు చెందిన ఇద్దరికీ షేక్ అబ్దుల్ కు 7000, వెంకటరాముడు కు 5000 రూపాయల చెక్కులను పంపిణీ చేశారు ఈ సందర్భంగా టంగుటూరి శీనయ్య మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక స్థోమత లేని నిరుపేదలను వసుధా ఫౌండేషన్ ద్వారా ఆదుకుంటున్నట్లు తెలిపారు. వసుధ ఫౌండేషన్ ద్వారా ఎంతోమంది పేద విద్యార్థులకు ఉపకార వేతనాలు, పుస్తకాలు అందించడం జరిగిందని, రాబోయే కాలంలో వసుధ ఫౌండేషన్ ద్వారా ఎంతో మందికి ఆర్థిక సహకారం అందిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో టీచర్ నాగరాజు ,సొసైటీ మాజీ అధ్యక్షులు మల్లారెడ్డి, యాగంటి దేవస్థానం మాజీ చైర్మన్ బత్తుల బాలిరెడ్డి, నగేష్ కుమార్, మిట్టపల్లె నాగేశ్వర రెడ్డి, ఎమ్. సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

టిడిపి నాయకుల దాడిలో గాయపడ్డ వైస్సార్సీపీ నాయకుడు కంబగిరి

పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి





బనగానపల్లె,నవంబర్ 24,పల్లెవెలుగు టీడీపీ నాయకుల దాడిలో గాయపడిన కంబగిరిని కోవెలకుంట్ల ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి పరామర్శించిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, టీడీపీ నాయకుల దాడిలో గాయపడ్డ బాధిత కుటుంబానికి అండగా ఉంటా. సంజామల మండలం పెరుసోముల గ్రామ 8 వార్డు మెంబర్ గా వైఎస్సార్సీపీ సానుభూతిపరురాలు భాగ్యలక్ష్మి గుడికి వెళుతుండగా అసభ్యంగా తిట్టిన టీడీపీ నాయకులు మండల జడ్పీటీసీ బెలుం వరలక్ష్మి భర్త బెలుం సురేంద్ర నాథ్ రెడ్డి... తన మరదలు,కుటుంబ సభ్యులను ఎందుకు తిట్టారంటూ అడిగిన గొల్ల కడియం కంబగిరి పై విచక్షణ రహితంగా దాడి చేసిన టీడీపీ నాయకులు.... దాడిలో గాయపడిన కంబగిరి ను ఆసుపత్రికి తరలించిన బంధువులు. కంబగిరి పై దాడి అనంతరం వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యుల మీద దాడులకు పాల్పడ్డ టీడీపీ నాయకులు. ఈ కార్యక్రమం లో వైఎస్సార్సీపీ నాయకులు చిన్న బాబు, సిద్ధంరెడ్డి రామ్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

నందివర్గం సర్పంచ్ గాండ్ల రాజేశ్వరి



బనగానపల్లె, నవంబర్ 24, పల్లెవెలుగు బనగానపల్లె మండలంలోని నందివర్గం గ్రామపంచాయతీ సర్పంచ్ గాండ్ల రాజేశ్వరి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం నందివర్గం గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థులుగా పోటీ చేసిన వారు విరమించుకోవడంతో టిడిపి మద్దతుతో పోటీ చేసిన గాండ్ల రాజేశ్వరి సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి పద్మజ నందివర్గం సర్పంచ్ గా నుండి సర్పంచు గాండ్ల రాజేశ్వరి ఎన్నికైనట్లు డిక్లరేషన్ పత్రాన్ని అందజేశారు.

చౌడేశ్వరి దేవి దీక్ష స్వీకరణ



బనగానపల్లె, నవంబర్ 24, పల్లెవెలుగు మండలంలోని నందవరం శ్రీ చౌడేశ్వరి దేవత దేవస్థానంలో కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని అమ్మవారి మండల దీక్షను మాల ధారణ స్వీకరించారు . మంగళవారం నందవరం చౌడేశ్వరీ దేవత దేవస్థానంలో జనవరి 4 వతేది వరకు భక్తులు అమ్మవారి మండల దీక్ష మాలధారణ స్వీకరించారు. ఉదయం అమ్మవారి నిత్య పూజ నిర్వహించి తదనంతరం ఆలయ అర్చక వేదపండితులచే విశేష పూజ చేయించి భక్తులకు మాలాధారణ మండల దీక్ష ఇవ్వడం జరిగింది. సుమారు 250 మంది భక్తులు నందవరం గ్రామస్తులతో పాటు వివిధ గ్రామాల వాసులు దీక్ష తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అసిస్టంట్ కమిషనర్ & కార్యనిర్వహణాధికారి ఎన్. శ్రీనివాస రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ పి.వి. నాగార్జున రెడ్డి పాల్గొన్నారు.

పూర్వం రాజకీయం అంటే విలువలు

☛నేడు సందుకో నాయకుడు, గల్లీకో లీడరు

☛సేవ తగ్గింది, హోదా పెరిగింది - మారిన రాజకీయ ట్రెండ్



బండి ఆత్మకూరు పల్లె వెలుగు నవంబర్ 24: పూర్వపు రోజుల్లో రాజకీయాలు అంటే విలువలతో కూడుకుని ఉండేవి. నాయకుడు అంటే ఊరికి పెద్దదిక్కుగా, అందరినీ కలుపుకుపోయే వ్యక్తిగా ఉండేవాడు. కానీ నేడు పరిస్థితి పూర్తిగా మారిపోయింది. సందుకో నాయకుడు, గల్లీకో లీడరు తయారయ్యాడు. పల్లెలో ప్రతి సందులోనూ ఒక లీడరు, ప్రతి గ్రూపులోనూ ఒక నాయకుడు కనిపిస్తున్నాడు. రాజకీయం సేవ కాకుండా హోదాగా, వ్యాపారంగా మారిపోయిందని పెద్దలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పూర్వం నాయకుడు అంటే ఇలా...

ఒకప్పుడు నాయకుడు కావాలంటే అది అంత సులభం కాదు. ఊర్లో పది మందికి మంచి చేసి ఉండాలి. పంచాయతీలో న్యాయం చెప్పి ఉండాలి. ఎవరి ఇంట్లో కష్టం వచ్చినా ముందుండాలి. పెళ్లైనా, చావైనా, గొడవైనా ముందు నిలబడేవాడే నాయకుడు. ఓటు అడగడానికి కూడా సిగ్గుపడేవారు. "నేను సేవ చేస్తా, ఒక్క అవకాశం ఇవ్వండి" అని చెప్పి ప్రజల ముందుకు వచ్చేవారు. గెలిచాక కూడా ఊరి పెద్దల మాటకు విలువ ఇచ్చేవారు. నాయకుడు తప్పు చేస్తే ఊరంతా "అయ్యో, అతను అలా చేశాడా?" అని బాధపడేది. విలువలకు, నైతికతకు భయం ఉండేది. పదవి పోయినా పరువు పోకూడదు అనుకునేవారు.

నేడు ఎందుకు ఇలా అయ్యింది?

నేడు రాజకీయం ఒక ఉద్యోగంలా, ఒక వ్యాపారంలా మారిపోయింది. దీనికి ప్రధాన కారణాలు ఇవేనని ప్రజలు చెబుతున్నారు.

1. సేవ తగ్గి, హోదా పెరిగింది : నాయకుడు అంటే సేవకుడు కాదు, కారు, బౌన్సర్లు, ఫాలోయింగ్ అనే భావన వచ్చేసింది. ఊరికి ఏం చేశాడు అని కాదు, ఎంత హంగామా చేస్తున్నాడు అని చూస్తున్నారు. 2. సోషల్ మీడియా ప్రభావం : పూర్వం పదేళ్లు సేవ చేస్తే వచ్చే పేరు, ఇప్పుడు పది రీల్స్ చేస్తే వచ్చేస్తుంది. గుడి దగ్గర ఫోటో, బడి దగ్గర ఫోటో, పేదోడికి సాయం చేస్తున్నట్లు ఒక ఫోటో పెడితే చాలు, అతడే పెద్ద లీడర్ అయిపోతున్నాడు. పని కంటే ప్రచారమే ఎక్కువైంది. 3. డబ్బు, కులం రాజకీయం : ఓటును విలువ చూసి వేయడం పోయింది. డబ్బు చూసి, కులం చూసి, మనోడా కాదా అని చూసి వేస్తున్న పరిస్థితి ఉంది. దీంతో మంచి చేసేవాడు వెనకబడి, డబ్బు ఉన్నవాడు ముందుకు వస్తున్నాడు. 4. యువతలో ఆవేశం, అనుభవం లేకపోవడం : యువత రాజకీయాల్లోకి రావడం మంచిదే. కానీ సేవ చేయకుండానే, అనుభవం లేకుండానే నేరుగా పదవి కావాలనుకోవడం వల్లే సందుకో లీడరు పుట్టుకొస్తున్నాడు.

మరి ఈ పరిస్థితుల్లో రాజకీయాలను ఎలా చూడాలి?

రాజకీయాలను ద్వేషించడం పరిష్కారం కాదు. అర్థం చేసుకుని చూడాలి.మొదట నాయకుడిని కాదు, అతని పనిని చూడాలి. ఏ పార్టీ, ఏ కులం అని కాదు, మన బండి ఆత్మకూరు మండలానికి ఏం చేశాడు? మన ఊరికి రోడ్డు వేశాడా? మన బడికి, గుడికి ఏం చేశాడు? మన రైతుకు ఏం చేశాడు? అని ప్రశ్నించాలి.రెండవది ప్రశ్నించే ఓటరు కావాలి. పూర్వం నాయకుడిని ప్రశ్నిస్తే తప్పు అనుకునేవారు. ఇప్పుడు ప్రశ్నించకపోతేనే తప్పు. "అన్నా, నువ్వు గెలిచాక ఏం చేస్తావ్? గెలవకముందు ఏం చేశావ్?" అని అడిగే ధైర్యం ప్రతి ఓటరుకు ఉండాలి. మూడవది మంచివాళ్లు ముందుకు రావాలి. రాజకీయం చెడ్డదని మంచివాళ్లు వదిలేస్తే, అది చెడ్డవాళ్ల చేతిలోనే ఉంటుంది. సందుకో లీడరు ఉన్నాడని బాధపడడం కాదు, మంచివాడు ఒక్కడు ముందుకు వస్తే చాలు, ఊరు బాగుపడుతుంది.

చివరగా ఒక మాట...పూర్వం విలువలు ఉన్న నాయకులు ఉండేవారు. ఇప్పుడు విలువలు ఉన్న ఓటర్లు ఉంటేనే మంచి నాయకులు వస్తారు. పల్లె బాగుపడాలంటే ముందు ఓటరు మారాలి. ఓటు అనేది అమ్ముకునే వస్తువు కాదు, ఊరి భవిష్యత్తును నిర్ణయించే ఆయుధం అని ప్రతి ఒక్కరూ గుర్తించాలి.

సంతాన లక్ష్మి ప్రత్యేక పూజ,

ఒడిబియ్యం కార్యక్రమంలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.

☛శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్న నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.

పల్లె వెలుగు పాణ్యం. నంద్యాల జిల్లా పాణ్యం



మండలం, ఎస్.కొత్తూరు గ్రామంలో వెలసిన శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానంలో మంగళవారం కార్తీక మాస పౌర్ణమి సందర్భంగా సంతానం లేని మహిళలకు సంతాన లక్ష్మి పూజ, ఒడిబియ్యం కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బైరెడ్డి శబరి చేతుల మీదుగా ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భాన్ని పురస్కరించుకొని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బైరెడ్డి శబరి ఆలయాన్ని సందర్శించి శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి ఆలయ అర్చకులు, ఈ.ఓ. నిర్వాహకులు



పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికి, ప్రత్యేక పూజలు నిర్వహించి వేదాశీర్వచనం అందించారు. అనంతరం ఆమె ఒడిబియ్యం కార్యక్రమ వివరాలను అడిగి తెలుసుకొని, నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారు.

ఆలయ ప్రధాన అర్చకులు కంపమల్ల నాగపుల్లయ్య శర్మ కుటుంబ సభ్యులు గత 8 సంవత్సరాలుగా ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించడం. కార్తీక పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలకు వివిధ ప్రాంతాల నుండి మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావడం, భక్తులు ఆలయ ధ్వజస్తంభం వద్ద దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకోవడం సంతోషం అన్నారు. ఆలయ మండపంలో ప్రధాన అర్చకులు కంపమల్ల



సుబ్బ సత్యనారాయణ శర్మ, అర్చకులు కంపమల్ల సుబ్బకృష్ణ శర్మ వేదమంత్రోచ్ఛారణల మధ్య మహిళలకు ఒడిబియ్యం పోసి, అందరికీ సంతాన ప్రాప్తి కలగాలని స్వామివారిని ప్రార్థించారు.

ఈ కార్యక్రమంలో ఆలయ ఈ.ఓ.యం.రామకృష్ణ, సెంట్రల్ ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ నరహరి విశ్వనాథ్ రెడ్డి, స్థానిక నాయకులు, ఆలయ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

రాజాసాహెబ్ పేటలో సనమాల రాజుకు వైఎస్సార్సీపీ శ్రేణుల మద్దతు

వంకాయ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి

పోరుమామిళ్ల, నవంబర్ 23 (పల్లె వెలుగు):



వైఎస్సార్ కడప జిల్లా పోరుమామిళ్ల మండలం రాజాసాహెబ్ పేట గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా వైఎస్సార్సీపీ బలపరిచిన సనమాల రాజు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయనకు మద్దతుగా వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో తరలివచ్చి ప్రచారంలో పాల్గొన్నారు. గ్రామంలోని వీధుల్లో పర్యటిస్తూ ప్రజలను కలిసి మద్దతు కోరారు. ఈ సందర్భంగా సనమాల రాజు మాట్లాడుతూ.. గ్రామ అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని, సర్పంచ్‌గా అవకాశం కల్పిస్తే తాగునీటి సమస్య పరిష్కారం, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల, సీసీ రోడ్ల నిర్మాణం, వీధిలైట్ల ఏర్పాటు, పారిశుధ్య నిర్వహణ, పాఠశాలల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.అదేవిధంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తానని, గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించేందుకు ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు. గ్రామంలో పచ్చదనం పెంపొందించడం, యువతకు క్రీడా సదుపాయాలు కల్పించడం, మౌలిక వసతుల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. కావున గ్రామ ప్రజలు తనకు ఒక అవకాశం కల్పించి వంకాయ గుర్తుపై ఓటు వేసి సర్పంచ్‌గా గెలిపించాలని సనమాల రాజు విజ్ఞప్తి చేశారు.

శివకేశవులకు ప్రీతికరమైన కార్తీక పౌర్ణమి

బండి ఆత్మకూరు పల్లె వెలుగు నవంబర్ 24: కార్తీక మాసంలో వచ్చే పౌర్ణమి తిథినే కార్తీక





పౌర్ణమి అంటారు ఈ కార్తీకమాసం శివకేశవులకు ప్రీతికరమైన మాసంగా పేర్కొంటారు కార్తీక పౌర్ణమి రోజున చేసే దీపదానం నది స్నానం ఉసిరి పూజలకు ఎంతో విశిష్టత ఉంది. పురాణం ప్రకారం శివుడు త్రిపురాసురులను సంహరించాడని అందుకే ఈ పౌర్ణమిని త్రిపుర పౌర్ణమి అని కూడా అంటారని పురాణాలు పేర్కొంటున్నాయి. కార్తిక పౌర్ణమి రోజున వెలిగించే ఒక దీపం ఫలితాన్ని ఇస్తుందని పెద్దలు చెబుతుంటారు తెల్లవారుజామున భక్తులు నదిలో చెరువుల్లో పుణ్యస్నానం చేశారు. కార్తీక పౌర్ణమి నాడు ఉసిరి చెట్టు కింద శ్రీహరి ఉంటాడని భక్తులు నమ్ముతారు అందుకే ఉసిరి చెట్టు కింద దీపం వెలిగించి ఉసిరికాయలను దానం చేస్తారు శివుడిని మారేడు జలాలతో పూజలు చేస్తే కోరిన కోరికలు తీరుతాయని భక్తుల నమ్మకం. ఎంతో విశిష్టత ప్రాముఖ్యత కలిగిన ఈ కార్తీక పౌర్ణమి రోజును భక్తులు భక్తిశ్రద్ధలతో పండుగ వాతావరణం లో జరుపుకున్నారు. బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న శివాలయాల్లో కార్తీక పౌర్ణమి పూజలు వైభవంగా జరిగాయి. మండల పరిధిలో ఉన్న ఓంకార సిద్దేశ్వర స్వామి దేవస్థానం లో కార్తీక పౌర్ణమి సందర్భంగా మహిళా భక్తులచే సామూహిక కుంకుమ పూజా కార్యక్రమాలు నిర్వహించారు భక్తులు పంచభూగ్గల కోనేరు నందు స్నానమాచరించి అశ్వత్థామ కట్టపై కార్తిక దీపాలు వెలిగించి, సిద్దేశ్వర స్వామి వారికి పంచామృత అభిషేకము అమ్మవారికి కుంకుమార్చన పూజా కార్యక్రమాలు నిర్వహించారు. బండి ఆత్మకూరు గ్రామం తో పాటు సింగవరం, సోమయాజుల పల్లె ,ఈర్నపాడు, లింగాపురం ,గాలి చెన్నయ్యపాలెం ,ఎర్రగుంట్ల ,కరిమిద్దల గ్రామాలతో పాటు సుదూర ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో ఓంకార పుణ్యక్షేత్రాన్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా భక్తులకు తీర్థ ప్రసాదాల వితరణ గావించారు. పుణ్యక్షేత్రంలో జ్వాలాతోరణం అత్యంత వైభవంగా జరిగింది. ఓంకార పుణ్యక్షేత్రంతోపాటు శివ నంది కృష్ణానది పుణ్యక్షేత్రాలను భక్తులు సందర్శించి పూజలు నిర్వహించారు. ఓంకార దేవస్థానం చైర్మన్ అల్లే చిన్నారెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నాగప్రసాద్ తోపాటు ధర్మకర్తల మండలి సభ్యులు అర్చకులు పాల్గొన్నారు.

ప్రతి ఓటరు తమ ఓటు హక్కును

వినియోగించుకునేలా కృషి చేయాలి: మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

☛కొత్తచెరువు మండలంలోని పలు గ్రామాల్లో కూటమి అభ్యర్థులతో ముఖ్య సమావేశం

☛ఉదయం 7 నుండి మధ్యాహ్నం 1 గంట వరకే పోలింగ్: అభ్యర్థులు, కార్యకర్తలకు నాయకుల దిశానిర్దేశం

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ జరిగే రోజు సమయం చాలా తక్కువగా ఉంటుందని, ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట లోపే ఓటర్లందరూ తమ ఓటు హక్కును వినియోగించుకునేలా అభ్యర్థులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని మాజీ మంత్రి, పుట్టపర్తి నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి పల్లె రఘునాథ్ రెడ్డి పిలుపునిచ్చారు.

మంగళవారం సత్యసాయి జిల్లా, పుట్టపర్తి నియోజకవర్గం, కొత్తచెరువు మండలంలోని పలు గ్రామాల్లో కూటమి సర్పంచ్, వార్డు సభ్యుల అభ్యర్థులతో ముఖ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పల్లె రఘునాథ్ రెడ్డితో పాటు పుట్టపర్తి నియోజకవర్గ పరిశీలకులు, ఏపీ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్ పర్సన్, నంద్యాల పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు కమ్మరి పార్వతమ్మ ముఖ్య అతిథులుగా పాల్గొని అభ్యర్థులకు దిశానిర్దేశం చేశారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ..



పోలింగ్ సమయాన్ని దృష్టిలో ఉంచుకుని స్థానిక ఓటర్లతో పాటు, ఉపాధి నిమిత్తం దూర ప్రాంతాల్లో ఉన్న ఓటర్లకు కూడా ముందుగానే సమాచారం అందించి, సకాలంలో పోలింగ్ కేంద్రాలకు చేరుకునేలా ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచించారు. ప్రతి ఓటు ఎంతో కీలకమని, కూటమి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కష్టపడాలని పేర్కొన్నారు.

కొత్తచెరువు మండలం కూటమి (టీడీపీ) సర్పంచ్ అభ్యర్థులు వీరే:

1. నారేపల్లి గ్రామం: దేమాసప్పు గారి అక్కమ్మ
2. మైలసముద్రం గ్రామం: మానేని రామాంజినమ్మ
3. కొడపగానిపల్లి గ్రామం: మేకల రామ్మోహన్
4. మైలేపల్లి గ్రామం: వీరప్ప గారి శివ

ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్ అభ్యర్థులు, వార్డు మెంబర్లు, కూటమి ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

శ్రీ భీర లింగేశ్వర స్వామి దేవస్థానం ప్రతిష్ట మహోత్సవాన్ని

విజయవంతం చేయండి.

పల్లె వెలుగు దినపత్రిక గడివేముల ఉమ్మడి కర్నూలు జిల్లా కేంద్రం పెదపాడు రోడ్డు లో ఏపీ మోడల్ స్కూల్ పక్కన సుమారు 2.50 కోట్ల రూపాయలతో నిర్మించిన శ్రీ భీర లింగేశ్వర స్వామి దేవస్థానం ప్రతిష్ట మహోత్సవాన్ని విజయవంతం చేయాలని ఉమ్మడి కర్నూలు జిల్లా కార్యవర్గ సభ్యుడు కె పాపారాయుడు తెలిపారు. ఈ నెల 27,28,29 మూడు రోజులపాటు శ్రీ బీర లింగేశ్వర స్వామి ప్రతిష్ట కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలుపుతూ 27వ తేదీ శుక్రవారం ఉదయం గణపతి పూజ, పుణ్య హవాచము, రిత్విక్ వరణము, యాగశాల ప్రవేశం, రక్షాబంధనము, గణపతి హోమము, మొదలగు పూజలు చేసి హారతి తీర్థ ప్రసాదములు అందించగలరని తెలిపారు. శనివారం 28వ తేదీ ఉదయం ప్రాతఃకాల పూజ, పూర్వక విశేష అభిషేకం, మూలమంత్ర హోమము, మొదలగు పూజలు చేసి హారతి తీర్థప్రసాదములు ప్రసాదించబడునని తెలిపారు.

ఆదివారం 29వ తేదీ ఉదయం ధనుస్సు లగ్నం శుభ పుష్యరాంశమందు, యంత్ర ప్రతిష్ట, విగ్రహ ప్రతిష్ట, ధ్వజ ప్రతిష్ట, ప్రతిష్టాంగ హోమము, కళాన్యాసము, కక్ష జ్వాల బలిహరణము, దేను దర్శనము, పూర్ణాహుతి, మంగళహారతి ప్రత్యేక



పూజలు చేసి పురోహితులు విరివింటి కృష్ణమూర్తి శర్మ, తోటపల్లి వెంకట గురురాజు ఆధ్వర్యంలో తీర్థ ప్రసాదములు ప్రసాదింపబడునని తెలిపారు. శ్రీ బీర లింగేశ్వర స్వామి ఆలయ నిర్మాణం కోసం కీర్తిశేషులు డాక్టర్ పుల్లన్న ఎంతో ఎనలేని కృషి చేయడం ఆయన ఆశయం నేటితో పూర్తయిందని జిల్లా కార్యవర్గ సభ్యుడు కె. పాపారాయుడు తెలిపారు. అలాగే బీర లింగేశ్వర స్వామి ఆలయానికి ఒకటిన్నర ఎకరం స్థలము విరాళంగా దానం చేసిన పాల సుంకన్న సహకారంతో నేడు ఈ దేవాలయం ప్రతిష్ట కార్యక్రమానికి రూపు దిద్దుకున్నదని చెప్పవచ్చని ఆయన తెలిపారు. ఈ దేవాలయం పూర్తి కావడానికి జిల్లా కురువ సంఘం ప్రధాన కార్యదర్శి ఎం.కె రంగస్వామి ఉమ్మడి కర్నూలు జిల్లా కురవ సంఘం నాయకులతో కలసి మెలసి ఉమ్మడిగా ఉండి నేడు ఈ దేవాలయం ప్రారంభోత్సవానికి శ్రీకారం చుట్టారని ఆయన తెలిపారు. కనుక ఉమ్మడి కర్నూలు జిల్లా కురువ కులస్తులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని శ్రీ బీర లింగేశ్వర స్వామి ఆలయ ప్రతిష్టను విజయవంతం చేయాలని ఉమ్మడి కర్నూలు జిల్లా కార్యవర్గ సభ్యుడు కె. పాపారాయుడు కురువ కులస్తులందరిని ప్రార్థిస్తూ అభ్యర్థించారు.

శ్రీ శ్రీ రణమండల ఆంజనేయస్వామి ఆలయంలో

వైభవంగా కార్తీక పౌర్ణమి దీపోత్సవం.

☛భక్తుల జయజయధ్వానాలతో మారుమోగిన కొండ ప్రాంతం.

☛జై శ్రీరామ్, జై హనుమాన్ నామస్మరణతో భక్తి పారవశ్యం.



ఆదోని (పల్లె వెలుగు): ఆదోని పట్టణంలోని శ్రీ శ్రీ రణమండల ఆంజనేయస్వామి దేవస్థానంలో కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తుల ఆధ్వర్యంలో వైభవంగా దీపోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తెల్లవారుజామున స్వామివారికి పంచామృత అభిషేకం, ప్రత్యేక పుష్పాలంకరణ, మహా మంగళహారతి వంటి విశేష పూజా కార్యక్రమాలను నిర్వహించారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆలయ ప్రాంగణంతో పాటు కొండపైకి వెళ్లే మెట్ల మార్గాన్ని భక్తులు దీపాలతో అలంకరించడంతో ఆ ప్రాంతమంతా ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. దీపాల వెలుగులు, భక్తుల జయజయధ్వానాలతో కొండ ప్రాంతం భక్తిమయంగా మారింది. ముఖ్యంగా భక్తులు పెద్ద ఎత్తున 'జై శ్రీరామ్.. జై హనుమాన్' అంటూ చేసిన నామస్మరణతో ఆలయ పరిసరాలు మారుమోగాయి. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఆదోని పట్టణంతో పాటు పరిసర గ్రామీణ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకొని దీపోత్సవంలో పాల్గొన్నారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ కార్యక్రమం విజయవంతమైంది. కార్తీక పౌర్ణమి సందర్భంగా శ్రీ శ్రీ రణమండల ఆంజనేయస్వామి వారి దివ్య ఆశీస్సులు ఆదోని పట్టణంతో పాటు గ్రామీణ ప్రాంతాల ప్రజలందరిపై ఉండాలని భక్తులు ఆకాంక్షించారు. జై శ్రీరామ్! జై హనుమాన్!

బనగానపల్లె మండలం లో 8 సర్పంచ్

స్థానాలు ఏకగ్రీవం, 16 స్థానాల్లో పోటీ

బనగానపల్లె, నవంబర్ 24, పల్లెవెలుగు బనగానపల్లె మండలం లో 8 గ్రామపంచాయతీ స్థానాలు ఏకగ్రీవమయ్యాయి .16 స్థానాల్లో అభ్యర్థులు పోటీలో ఉండడంతో ఈనెల 29వ తేదీన ఎన్నికలు జరగనున్నాయి. తెలుగుదేశం పార్టీ మద్దతుతో బనగానపల్లె మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా బీసీ ఇందిరా రెడ్డి, పలుకూరు మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా చల్లా మద్దిలేటి, యాగంటి పల్లె గ్రామపంచాయతీ సర్పంచ్ గా బండి వరలక్ష్మీదేవి, నందివర్గం గ్రామపంచాయతీ సర్పంచ్ గాండ్ల రాజేశ్వరి, యనకండ్ల గ్రామపంచాయతీ సర్పంచ్ గా బొబ్బల భారతి, అప్పలాపురం సర్పంచ్ గా బోయ ప్రసాద్, మిట్టపల్లె గ్రామపంచాయతీ సర్పంచ్ గా మల్లెల లావణ్య, రామకృష్ణాపురం గ్రామపంచాయతీ సర్పంచ్ గా పిడతల ప్రకాశం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పసుపల, చిన్న రాజుపాలెం తండా, క్రిష్ణగిరి, పాతపాడు ,మీరాపురం, ఎర్రగుడి, తిమ్మాపురం ,బీరవోలు, రామతీర్థం, నందవరం, వెంకటాపురం ,కైపా, టంగుటూరు ,ఇల్లూరు కొత్తపేట, తమ్మడపల్లె గ్రామపంచాయతీలో అభ్యర్థులు పోటీలో ఉండడంతో ఈ నెల 29వ తేదీన ఎన్నికలు జరగనున్నాయి

శ్రీ చౌడేశ్వరి దేవస్థానం నందు అంగరంగ వైభవంగా పల్లకి సేవ, సహస్ర దీపాలంకరణ సేవ





బనగానపల్లె, నవంబర్ 24,పల్లెవెలుగు మండలం లోని నందవరం శ్రీ చౌడేశ్వరి అమ్మవారి దేవస్థానం నందు ఈ రోజు కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని ఉదయం అమ్మవారి మూల మూర్తికి విశేష పూజలు నిర్వహించినారు. సాయంత్రం అమ్మవారి ఉత్సవ మూర్తి కి విశేష అలశీకరణ చేసి పల్లకీ సేవ మరియు సహస్ర దీపాలంకరణ సేవ అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగినది. ఇందులో అధిక సంఖ్యలో భక్తులు, గ్రామస్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

ర్యాలి ఉమా కమండలేశ్వర స్వామి దేవస్థానంలో

వైభవంగా కార్తీక పౌర్ణమి వేడుకలు

ర్యాలి, నవంబర్ 24 ప్రముఖ పుణ్యక్షేత్రమైన ర్యాలి గ్రామంలో వేంచేసి ఉన్న ఉమా కమండలేశ్వర



స్వామి వారి దేవస్థానంలో పవిత్ర కార్తీక మాసం, కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం విశేష పూజా కార్యక్రమాలు అత్యంత వైభవంగా జరిగాయి. తెల్లవారుజాము నుంచే ఆలయంలో అర్చకులు స్వామివారికి శాస్త్రోక్తంగా ప్రత్యేక అభిషేకాలు, విశేష పూజలు నిర్వహించారు. రాత్రి సమయంలో ఆలయ ప్రాంగణంలో భక్తిశ్రద్ధలతో జ్వాలాతోరణ మహోత్సవాన్ని నిర్వహించగా, అనంతరం ఉమా కమండలేశ్వర స్వామి, జగన్మోహిని కేశవ స్వామి, క్షేత్రపాలకులు గోపాల స్వామి వార్లతో గ్రామ వీధులలో గ్రామోత్సవం అట్టహాసంగా సాగింది. ఆలయ కార్యనిర్వహణాధికారి పర్యవేక్షణలో జరిగిన ఈ వేడుకలకు భక్తులు, గ్రామస్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి స్వామివార్లను దర్శించుకున్నారు. జ్వాలాతోరణం కాంతుల నడుమ, భక్తుల నామస్మరణతో ర్యాలి క్షేత్రమంతా ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది

మహానంది మండలంలో ముగిసిన ఎన్నికల ఉపసంహరణ

గ్రామాల్లో హోరాహోరీ పోరుకు రంగం సిద్ధం



మహానంది, పల్లె వెలుగు మహానంది మండలంలో 13 పంచాయితీలకు ఎన్నికల నామినేషన్ల ఉపసంహరణ ఘట్టం మంగళవారం ముగిసింది.రెండవ దశ పంచాయతీ పోరులో పోటీ చేసే అభ్యర్థులు ఎవరనేది తేలిపోయింది. బరిలో అభ్యర్థుల జాబితాను, వారి గుర్తులను ప్రకటించారు.బుధవారం నుంచి ప్రచారం ముమ్మరం కానున్నది. దీంతో పలు గ్రామాల్లో హోరాహోరీ పోరుకు రంగం సిద్ధమైంది. మండలంలో గ్రామ పంచాయతీ ఎన్నికల సందడి మొదలైంది. ప్రధాన రాజకీయ పార్టీల మద్దతుతో పాటు స్థానిక వర్గాల సమీకరణాలు కూడా ఫలితాలను ప్రభావితం చేసే అవకాశముందని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. నామినేషన్ల ఉపసంహరణ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ ఐ ఎల్. శివాంజల్ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.

శ్రీ వల్లి సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి పుణ్యక్షేత్రంలో రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరము. మెగా రక్తదాన శిబిరం.

పల్లె వెలుగు పాణ్యం. ఇండియన్ రెడ్ క్రాస్ జిల్లా ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరము మెగా



ప్రెసిడెంట్ గౌరవ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పాణ్యం మండలం కొత్తూరు శ్రీ వల్లి సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి క్షేత్రం నందు భారీ స్థాయిలో ఏర్పాటుచేసిన సామూహిక ఒడిబియ్యం కార్యక్రమం ను పురస్కరించుకొని ప్రధాన అర్చకులు పంపమల్ల సత్యనారాయణ స్వామి సురేష్ స్వామి సహకారంతో రెడ్ క్రాస్ రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ దస్తగిరి పర్ల తెలిపారు .

ఈ కార్యక్రమంలో 56 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేయడం జరిగిందని అలాగే , రెడ్ క్రాస్ మీ ఇంటికి మీ డాక్టర్ ప్రాజెక్టు వైద్య బృందం సహకారంతో దాదాపు 400 మంది భక్తులకు ప్రాథమిక వైద్య సేవలు బీపీ షుగర్ పరీక్షలు పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు .

ఈ కార్యక్రమం రెడ్ క్రాస్ స్వచ్ఛంద సభ్యులు వనం మహేంద్ర ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించగా నంద్యాల మీ ఇంటికి మీ డాక్టర్ ప్రాజెక్టు వైద్యులు డాక్టర్ కమల్ తమ బృందం చే వైద్య సేవలు అందించారు, నంద్యాల రెడ్ క్రాస్ డిఎఫ్ఓ అబ్దుల్లా రెండు శిబిరాలను పర్యవేక్షించగా, కర్నూల్ రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో కర్నూలు నంద్యాల టెక్నీషియన్లు 56 మంది దాతలచే రక్తం సేకరించారు.

రామకృష్ణ డిగ్రీ కళాశాల రెడ్ క్రాస్ ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ రెండు శిబిరాల విజయవంతానికి సహకరించారు.

ఈ సందర్భంగా కార్తీకమాసం ప్రారంభమైనప్పటి నుంచి ఉమ్మడి కర్నూలు జిల్లా రెడ్ క్రాస్ స్వచ్ఛంద సభ్యులు వనం మహేంద్ర ఎంతో సహకరిస్తున్నారని వారికి నంద్యాల కర్నూలు రెడ్ క్రాస్ సిబ్బంది వైద్యుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది.

సంపాదకీయం...

విద్యా వ్యవస్థకు ప్రాణం!

విద్య అనేది కేవలం అక్షరాస్యతను పెంచే ప్రక్రియ కాదు. ఒక వ్యక్తి ఆలోచనా విధానాన్ని, వ్యక్తిత్వాన్ని, సామాజిక దృక్పథాన్ని తీర్చిదిద్ది, సమాజ భవిష్యత్తును నిర్మించే శక్తివంతమైన సాధనం. ఈ ప్రక్రియలో పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాలకు ఎంత ప్రాధాన్యత ఉందో, వాటిలో పనిచేసే ఉపాధ్యాయులకు అంతకంటే ఎక్కువ ప్రాధాన్యత ఉంది. భవనాలు, డిజిటల్ సదుపాయాలు, పాఠ్యపుస్తకాలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం విద్యా వ్యవస్థకు అవసరమైన వనరులే అయినప్పటికీ, విద్యార్థుల్లో జిజ్ఞాసను, సృజనాత్మకతను, విమర్శనాత్మక ఆలోచనను పెంపొందించగలిగేది నిబద్ధత కలిగిన ఉపాధ్యాయుడు మాత్రమే. అందువల్ల భారత విద్యారంగం ఎదుర్కొంటున్న అసలు సవాలు ఉపాధ్యాయుల సంఖ్యను పెంచడం ఒక్కటే కాదు, బోధన పట్ల ఆసక్తి, సామాజిక బాధ్యత, వృత్తిపరమైన నిబద్ధత కలిగిన అధ్యాపకులను తయారుచేయడం.

దేశంలో విద్యాసంస్థల సంఖ్య, విద్యార్థుల నమోదు, ఉపాధ్యాయుల సంఖ్య పెరుగుతున్నప్పటికీ, విద్యా ప్రమాణాలు ఆశించిన స్థాయిలో మెరుగుపడుతున్నాయా అన్నది కీలకమైన ప్రశ్న. కేంద్ర విద్యాశాఖ విడుదల చేసిన యూడైస్ ప్లస్ (యూనిఫైడ్ డిస్ట్రిక్ట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ ఫర్ ఎడ్యుకేషన్ ప్లస్) 2025-26 నివేదిక ప్రకారం దేశంలో ఉపాధ్యాయుల సంఖ్య కోటి రెండు లక్షలకు పైగా చేరింది. పాఠశాలల సంఖ్య 14.67 లక్షలుగా ఉంది. అయినప్పటికీ సుమారు లక్ష పాఠశాలలు ఒకే ఉపాధ్యాయుడితో నడుస్తుండటం విద్యావ్యవస్థలోని అసమానతలను వెల్లడిస్తోంది. జాతీయ స్థాయిలో ఉపాధ్యాయుల సగటు సంఖ్య పెరిగినంత మాత్రాన మారుమూల ప్రాంతాల్లోనూ నాణ్యమైన బోధన అందుతున్నదని భావించలేం.

విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు కూడా ఆందోళన కలిగిస్తున్నాయి. ఏఎస్ఈఆర్ (యాన్యువల్ స్టేటస్ ఆఫ్ ఎడ్యుకేషన్ రిపోర్ట్) 2024 గణాంకాల ప్రకారం ఐదో తరగతి చదువుతున్న ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల్లో రెండో తరగతి స్థాయి పాఠ్యాన్ని చదవగలిగినవారు 48.7 శాతం మాత్రమే. భాగహారం చేయగలిగినవారు 30.7 శాతంగా ఉన్నారు. అంటే పాఠశాలలో తరగతులు పెరుగుతున్నా, ప్రాథమిక అభ్యసన సామర్థ్యాలు అందరిలోనూ అభివృద్ధి చెందడం లేదన్నమాట. ఈ పరిస్థితికి ఉపాధ్యాయులనే ఏకపక్షంగా బాధ్యులను చేయడం సరికాదు. బోధనా పద్ధతులు, తరగతి గది వాతావరణం, విద్యార్థుల సామాజిక నేపథ్యం, పాఠశాలల నిర్వహణలోని లోపాలు కూడా పరిశీలించాలి.

ప్రస్తుతం అనేక విద్యాసంస్థల్లో బోధన ఒక సృజనాత్మక ప్రక్రియగా కాకుండా, సిలబస్ పూర్తి చేయడం, హాజరు నమోదు చేయడం, పరీక్షల నిర్వహణ, నివేదికలు సమర్పించడం వంటి యాంత్రిక కార్యకలాపాల సమాహారంగా మారుతోంది. ఉపాధ్యాయుడి సమయమంతా బోధనేతర పనులకే వెచ్చించాల్సి వస్తే విద్యార్థులతో వ్యక్తిగతంగా మమేకమయ్యే అవకాశం ఎక్కడుంటుంది? ముఖ్యంగా ప్రైవేటు విద్యాసంస్థల్లో ప్రవేశాల ప్రచారం, ఫీజుల వసూళ్లు, ఇతర పరిపాలనా బాధ్యతలను అధ్యాపకులపై మోపడం వారి వృత్తిపరమైన గౌరవాన్ని దెబ్బతీస్తోంది. ఉపాధ్యాయుడిని విద్యార్థుల భవిష్యత్తును నిర్మించే విద్యావేత్తగా కాకుండా, సంస్థ వ్యాపార ప్రయోజనాలను నెరవేర్చే ఉద్యోగిగా చూడటం ప్రమాదకరం.

మరోవైపు తక్కువ వేతనాలు, కాంట్రాక్టు నియామకాలు, ఉద్యోగ భద్రత లేకపోవడం, వేతనాల చెల్లింపులో జాప్యం వంటి సమస్యలు అధ్యాపకుల ఆత్మవిశ్వాసాన్ని, పనిపట్ల ఆసక్తిని దెబ్బతీస్తున్నాయి. సమర్థులైన ఉపాధ్యాయుల నుంచి అత్యుత్తమ ఫలితాలను ఆశించే సంస్థలు ముందుగా వారికి గౌరవప్రదమైన వేతనం, ఉద్యోగ భద్రత, పరిశోధనకు అవకాశం, వృత్తిపరమైన స్వేచ్ఛ కల్పించాలి. ఉపాధ్యాయుడి సంక్షేమాన్ని విస్మరించి విద్యార్థుల సంక్షేమాన్ని సాధించాలనుకోవడం ఆచరణ సాధ్యం కాదు.

ఉన్నత విద్యారంగంలో మరో తీవ్రమైన సమస్య బోధనకు, పరిశోధనకు మధ్య పెరుగుతున్న అంతరం. పరిశోధనా పత్రాల సంఖ్య, ప్రమోషన్లు, పట్టాల సాధనకే ప్రాధాన్యత ఇస్తూ, తరగతి గదిలో బోధనా నైపుణ్యాన్ని నిర్లక్ష్యం చేయడం తగదు. నియామకాల్లో విద్యార్హతలు, అర్హత పరీక్షలతోపాటు విషయ పరిజ్ఞానం, సంభాషణా నైపుణ్యం, సహనం, విద్యార్థులను ప్రేరేపించే సామర్థ్యాన్ని కూడా పరీక్షించాలి. నిరంతర శిక్షణ, ఆధునిక పరిజ్ఞానంపై అవగాహన, పరిశోధనకు తగిన సమయం కల్పించాలి.

జాతీయ విద్యా విధానం 2020 విద్యార్థుల్లో సృజనాత్మకత, విమర్శనాత్మక ఆలోచన, అనుభవాధారిత అభ్యసనాన్ని ప్రోత్సహించాలని నిర్దేశించింది. అయితే ఇవి విధాన పత్రాలకే పరిమితం కాకుండా తరగతి గదుల్లో ఆచరణలోకి రావాలి. ఉపాధ్యాయుడికి బోధనా స్వేచ్ఛ, తగిన వనరులు, ప్రోత్సాహం కల్పించినప్పుడే ఈ లక్ష్యాలు నెరవేరుతాయి.

అంతిమంగా, దేశ భవిష్యత్తును నిర్ణయించేది విద్యాసంస్థల సంఖ్య కాదు, అక్కడ తయారయ్యే విద్యార్థుల ఆలోచనా నాణ్యత. ఉపాధ్యాయుడిని కేవలం ఉద్యోగిగా కాకుండా సమాజ నిర్మాణకర్తగా గుర్తించాలి. అర్హత కలిగిన ఉపాధ్యాయులు వ్యవస్థను నడిపిస్తారు; నిబద్ధత కలిగిన ఉపాధ్యాయులు తరతరాల భవిష్యత్తును మారుస్తారు. భారత విద్యారంగానికి ఇప్పుడు కావలసింది రెండో తరహా ఉపాధ్యాయులే. పాఠాలు చెప్పే ఉపాధ్యాయులు కాదు, ఆలోచించడం నేర్పే గురువులు దేశానికి అవసరం.

పత్తికొండ, ఆస్పరి వద్ద సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులు నిర్మించాలి.

● హంద్రీనీవా నీటిని తాగునీటి అవసరాలకు వినియోగించాలి. ● ఆదోని జిల్లా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు నూర్ అహ్మద్ డిమాండ్.

ఆదోని (పల్లె వెలుగు): పత్తికొండ, ఆస్పరి ప్రాంతాల్లో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులు నిర్మించాలని ఆదోని జిల్లా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఎ. నూర్ అహ్మద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం పత్తికొండ పట్టణం సమీపంలో ప్రవహిస్తున్న హంద్రీనీవా ప్రాజెక్టు కాల్వను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా నూర్ అహ్మద్ మాట్లాడుతూ.. రాయలసీమలో, ముఖ్యంగా ఆదోని ప్రాంతంలో పట్టణాలు, గ్రామాల పక్కనే నదులు, కాల్వలు ప్రవహిస్తున్నప్పటికీ ప్రజలు తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్న పరిస్థితి బాధాకరమన్నారు. తుంగభద్ర నదితో పాటు హంద్రీనీవా వంటి నీటి వనరులు అందుబాటులో ఉన్నప్పటికీ వాటిని ప్రజల తాగునీటి అవసరాలకు పూర్తిస్థాయిలో వినియోగించుకోలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. పత్తికొండ పట్టణం సమీపంలో ఆలూరు, మంత్రాలయం, పత్తికొండ, ఎమ్మిగనూరు



హంద్రీనీవా కాల్వ ప్రవహిస్తున్నప్పటికీ పత్తికొండ, ఆస్పరి, చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు తాగునీటి కష్టాలు తప్పడం లేదన్నారు. ప్రభుత్వం ప్రత్యేక చట్టం లేదా విధానపరమైన నిర్ణయం తీసుకొని హంద్రీనీవా నీటిని ఆయా ప్రాంతాల తాగునీటి అవసరాలకు సరఫరా చేయాలని కోరారు. ఆదోని, నియోజకవర్గాల పరిధిలోని ప్రజల తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం సమగ్ర ప్రణాళిక రూపొందించాలని నూర్ అహ్మద్ డిమాండ్ చేశారు. ముఖ్యంగా పత్తికొండ, ఆస్పరి ప్రాంతాల సమీపంలో సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులు నిర్మించి, హంద్రీనీవా నీటిని నిల్వ చేసి ప్రజలకు తాగునీటిని అందించేలా చర్యలు చేపట్టాలని కోరారు. తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడంలో ప్రభుత్వం విఫలమైతే ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. ప్రజల ప్రాథమిక అవసరమైన తాగునీటిపై ప్రభుత్వం తక్షణమే దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. -- ఎ. నూర్ అహ్మద్ ఆదోని జిల్లా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు

కూటమి ప్రభుత్వం, అధికారుల మీద ఫైర్ అయిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

బనగానపల్లె నవంబర్ 24,పల్లెవెలుగు బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



బనగానపల్లె పట్టణ వైఎస్సార్సీపీ కార్యాలయం నందు మంగళవారం పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి కూటమి ప్రభుత్వం,అధికారుల మీద ఫైర్ అయిన బనగానపల్లె పట్టణ మేజర్ గ్రామ పంచాయతీ ఎన్నికలను బహిష్కరించిన వైఎస్సార్సీపీ బలపరిచిన వార్డు మెంబర్లు.... మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి రాజకీయంగా ఎదుర్కొనలేకే

అధికారులు,పోలీసుల తో కలిసి కూటమి నాయకులు... కవలం మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి భార్య కోసం నిబంధనలు తిలోదకాలు ఇచ్చి జనరల్ రిజర్వేషన్ కేటాయింపు చేసిన మండల అభివృద్ధి అధికారి,గ్రామ పంచాయతీ కార్యనిర్వహణ అధికారి. మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి కనుసన్నల్లో విధులు నిర్వహించిన రిటర్నింగ్ అధికారి,పోలీసులు వైఎస్సార్సీపీ బలపరిచిన అభ్యర్థి అబ్దుల్ ఫైజ్ నామినేషన్ తిరస్కరణకు పాల్పడ్డ అధికారులు,పోలీస్ లు భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు 20 వార్డు లలో 9 వైఎస్సార్సీపీ వార్డు మెంబర్లు కూడా తమకు వద్దు అని ఎన్నికల బహిష్కరణ బ్దుల్ ఫైజ్ తమ స్థాయి కాదు అంటున్న మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి కి సవాల్ విసిరిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి నీ స్థాయి అబ్దుల్ ఫైజ్ కి కాకుంటే మరి ఎన్నికలకు ఎందుకు భయపడుతున్నావు మంత్రిగా ఉండి నీ భార్య కు సర్పంచ్ పదవా బనగానపల్లె పట్టణంలో బడుగు బలహీన వర్గాల వారికి సర్పంచ్ పదవి ఇవ్వొచ్చు కదా మంత్రి బిసి మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి కి ఎందుకు పోలీస్ లు అత్యుత్సాహం చూపిస్తున్నారు కూటమి ప్రభుత్వంలో పోలీస్ లు కూడా చేరారు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన ప్రతి అధికారి భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు. బనగానపల్లె పట్టణ సర్పంచ్,వార్డు మెంబెర్స్ పదవులు టీడీపీ కి భిక్ష వేస్తున్నాము తీసుకో మంత్రి బిసి..

వైసిపి నుండి టిడిపిలోకి చేరిక,,,,,

నందవరం పల్లె వెలుగు నవంబర్ 24 నందవరం మండలంలోని పెద్ద కొత్తిలి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు మల్లికార్జున యాదవ్ ఆధ్వర్యంలో చిన్న కొత్తిలి గ్రామానికి చెందిన వైసిపి సీనియర్ నాయకులు కురువ హనుమంతు తో పాటు పది కుటుంబాలు ఎమ్మెల్యే బివి జయ నాగేశ్వర రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు.ఎమ్మెల్యే బివి వారికి పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా అనుమంతు మాట్లాడుతూ గ్రామంలో తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కి కృషి చేస్తానని తెలిపారు.అనంతరం తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్ల చంద్రశేఖర్ ను కలిసి సన్మానించారు.ఈ కార్యక్రమం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గజేంద్ర రెడ్డి, సత్య రెడ్డి, భ్రమనందా రెడ్డి,చిన్న రంగన్న యాదవ్,సూరి యాదవ్,బసవరాజు యాదవ్,బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



శివనామస్మరణలతో మారుమోగిన

మహానంది క్షేత్రం



-కనులపండువగా కోటి దీపోత్సవం.. -జ్వాలతోరణం సర్వపాపహరణం..

మహానంది, పల్లె వెలుగు

మహానంది పుణ్యక్షేత్రంలో భక్తులు పోటెత్తారు. మంగళవారం కార్తీక మాసం పౌర్ణమిని పురస్కరించుకొని, రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన భక్తులే కాక, పలు ప్రాంతాలకు చెందిన భక్తులు వేల సంఖ్యలో మహానందికి తరలివచ్చారు. వేకువ జాము నుంచే భక్తులు కోనేరులలో పుణ్యస్నానాలు ఆచరించి, శ్రీ కామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. స్వామి అమ్మవార్లకు అభిషేకం, కుంకుమార్చన పూజలు, కేదారేశ్వర స్వామి నోములు నిర్వహించుకున్నారు.

మహిళలు ఆలయంలోని ధ్వజస్తంభం, నంది స్తూపం, నాగుల కట్ట వద్ద భక్తిశ్రద్ధలతో కార్తిక దీపాలు వెలిగించి స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు.శ్రీ కామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర, వినాయక నంది, గరుడ నంది, ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి.క్షేత్రంలో సాయంత్రం వైభవంగా జ్వాలాతోరణం, కోటి దీపోత్సవం కార్యక్రమం ఆలయ ఈవో నల్లకాలువ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్తీక పౌర్ణమి జ్వాలా తోరణం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నంద్యాల ఏఎస్పీ సుస్మిత , తహసిల్దార్ రమాదేవి పాల్గొన్నారు. వీరి చేత ఆలయ వేద పండితులు రవిశంకర అవధాని బృందం వేదోక్తంగా మహానందీశ్వర స్వామి వారి గర్భగుడిలో గణపతి పూజతో పాటు వివిధ రకాల పూజలు నిర్వహించారు. అంతకుముందు అఖండ దీపంతో కాగడను తీసుకొని, నవ వినాయకుని విగ్రహాల వద్ద రాజగోపురం ముందు సిద్ధంగా ఉంచిన జ్వాల తోరణాన్ని వెలిగించారు. శ్రీ కామేశ్వరి దేవి మహానందీశ్వర స్వామి వారి కి తొలి హారతినిచ్చి ఆహ్వానించారు. పలు ప్రాంతాలకు చెందిన భక్తజనం మహానందికి తరలివచ్చి పుష్కరిణీలలో స్నానాలు



ఆచరించి,తమ భక్తి మేరకు 365 ఒత్తుల మొదలు, కోటి ఒత్తుల వరకు దీపాలు వెలిగించి, జన్మ సార్థకత కార్తీక దీపారాధన చేసి తరించారు.వేలాది మంది భక్తులు దైవ దర్శనం చేసుకున్నారు. శివనామస్మరణ పంచాక్షరిలతో మహానంది క్షేత్రం మారుమోగింది. భక్తుల రద్దీ దృష్ట్యా ఆలయ అధికారులు ప్రత్యేక క్యూ లైన్ ఏర్పాట్లు చేశారు. ఆలయానికి వచ్చే భక్తులకు దాతలు మధ్యాహ్న సమయంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. మహానంది ఎస్సై శివాంజల్ ఆధ్వర్యంలో భక్తుల రద్దీ దృష్ట్యా భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక బందోబస్తుతో నిఘా ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈవో మధు, అధికారులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

పంచాయతీ పోరుకు 'ఖాకీ' కవచం..

2 వేల మందితో పటిష్ట బందోబస్తు!

అల్లర్లు సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవు: కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ హెచ్చరిక

రేపు 8 మండలాల్లోని 135 పంచాయతీలకు తొలి విడత ఎన్నికలు

1,420 పోలింగ్ కేంద్రాలు.. సీసీ కెమెరాలు, 20 డ్రోన్లతో నిరంతర నిఘా

విజయోత్సవ ర్యాలీలు, బాణసంచా కాల్చడంపై నిషేధం.. 163 బీఎన్ఎస్ఎస్ అమలు

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో కర్నూలు జిల్లాలో ఈ నెల 26వ తేదీన జరగనున్న మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలను అత్యంత ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు పోలీసు యంత్రాంగం సర్వం సిద్ధమైంది. సుమారు 2 వేల మంది పోలీసు బలగాలతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల వేళ ఎవరైనా శాంతిభద్రతలకు విఘాతం కలిగించినా, అల్లర్లకు పాల్పడినా ఉక్కుపాదం మోపుతామని ఆయన స్పష్టం చేశారు.

ఎన్నికల బందోబస్తు ముఖ్యాంశాలు:

ఎన్నికలు జరిగే స్థానాలు: జిల్లాలోని 8 మండలాల్లో 148 పంచాయతీలకు గాను 13 ఏకగ్రీవం కాగా, మిగిలిన 135 పంచాయతీల్లో పోలింగ్ జరగనుంది.



పోలింగ్ కేంద్రాలు: మొత్తం 1,420 కేంద్రాలకు గాను 52 అత్యంత సమస్యాత్మక (హైపర్ సెన్సిటివ్), 67 సమస్యాత్మక (సెన్సిటివ్), 1,301 సాధారణ కేంద్రాలుగా గుర్తించారు. వీటిపై సీసీ కెమెరాలు, 20 డ్రోన్లతో నిఘా ఉంచారు.

భారీగా బలగాలు: 120 మంది పోలీసు అధికారులు, 1,600 మంది సివిల్ పోలీసులు, 300 మంది ఏఆర్ పోలీసులు, 6 ప్లటూన్ల ఏపీఎస్పీ బలగాలను విధుల్లో మోహరించారు.

మెరుపు దళాలు: అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు 70 రూట్ మొబైల్స్, 25 ట్రైకింగ్ ఫోర్సులు, 25 స్పెషల్ ట్రైకింగ్ ఫోర్సులు, 7 డీఎస్పీ ట్రైకింగ్ ఫోర్సులు, 8 ఫ్లయింగ్ స్క్వాడ్‌లతో పాటు 8 బార్డర్ చెక్ పోస్టులను ఏర్పాటు చేశారు.

ఎస్పీ కీలక ఆదేశాలు – హెచ్చరికలు:

ఆంక్షలు అమలు: జిల్లావ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళితో పాటు 163 బీఎన్ఎస్ఎస్ (గతంలో 144 సెక్షన్), పోలీస్ యాక్ట్ 30 నిబంధనలు కఠినంగా అమల్లో ఉంటాయి. పాత నేరస్తులు, రౌడీషీటర్ల కదలికలపై నిరంతర నిఘా పెట్టారు.

ర్యాలీలకు నో ఛాన్స్: ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్న వెంటనే కేంద్రాల నుంచి వెళ్లిపోవాలి. ఫలితాల అనంతరం విజయోత్సవ ర్యాలీలు, ఊరేగింపులు, బాణసంచా కాల్చడం, రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం పూర్తిగా నిషేధం. నిబంధనలు ఉల్లంఘిస్తే కేసులు తప్పవు.

నిర్భయంగా ఓటేయండి: సిబ్బంది పూర్తి నిష్పక్షపాతంగా విధులు నిర్వర్తించాలని ఆదేశించిన ఎస్పీ.. ఓటర్లు ఎలాంటి ఒత్తిళ్లు, ప్రలోభాలకు లొంగకుండా నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.

26 వార్డు కౌన్సిలర్ అభ్యర్థి సుభద్రమ్మకు

పుట్టినరోజు శుభాకాంక్షలు,,,,,,

ఎమ్మిగనూరు పల్లె వెలుగు నవంబర్ 24 కర్నూలు జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్ల చంద్రశేఖర్



సతీమణి ఎమ్మిగనూరు పట్టణ 26వ వార్డు కౌన్సిలర్ భాస్కర్ల సుభద్రమ్మ పుట్టినరోజు ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యకర్తలు నాయకులు వార్డు కౌన్సిలర్లు సుభద్రమ్మ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వార్డ్ కౌన్సిలర్ గా విజయం సాధించిన తర్వాత వచ్చిన మొదటి పుట్టినరోజు కావడంతో చాలా సంతోషంగా ఉందని అలాగే ప్రజలకు టిడిపి కార్యకర్తలకు నాయకులకు నా తోటి వార్డు కౌన్సిలర్లకు నాకు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు అని తెలిపారు.

కార్తీక పౌర్ణమి సందర్భంగా గిడ్డ

ఆంజనేయ స్వామివారిని దర్శించుకున్న,,,,,,

- జిల్లా ఉపాధ్యక్షులు వై. ప్రదీప్ రెడ్డి ,,,,,

ఎమ్మిగనూరు పల్లె వెలుగు నవంబర్ 24 కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని పెద్దకడబూరు మండల పరిధిలోని తారాపురం గ్రామంలో కొలువై ఉన్న శ్రీ గిడ్డ ఆంజనేయ





స్వామివారిని దిజిల్లా ఉపాధ్యక్షులు వై. ప్రదీప్ రెడ్డి భక్తిశ్రద్ధలతో దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో తో పాటు పెద్దకడబూరు మండల అధ్యక్షులు రామ్మోహన్ రెడ్డి , స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం స్థానిక నాయకులు, కార్యకర్తలతో సమావేశమై రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన అంశాలపై చర్చించారు. గ్రామాల్లో పార్టీ పరిస్థితులు, నాయకులు మరియు కార్యకర్తల సమన్వయం, ఎన్నికల సన్నద్ధత తదితర విషయాలపై అభిప్రాయాలను తెలుసుకున్నారు.

కష్టజీవి కడుపు కొట్టిన 'మైనర్' దొంగలు.. 48 గంటల్లోనే కటకటాల్లోకి!

-చాకచక్యంగా చోరీ సొత్తును రికవరీ చేసిన కర్నూలు నాల్గవ పట్టణ పోలీసులు

4 తులాల బంగారం, రూ.45 వేల నగదు, సెల్‌ఫోన్ స్వాధీనం

కేసును వేగంగా ఛేదించిన సీఐ బి.వి. విక్రమ సింహ బృందం

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో రెక్కాడితే గానీ డొక్కాడని ఓ కష్టజీవి ఇంట్లో కన్నం వేసి, ఆమె కష్టార్జితాన్ని దోచుకెళ్లిన ఇద్దరు మైనర్ బాలుర ఆట కట్టించారు కర్నూలు నాల్గవ పట్టణ పోలీసులు. కేసు నమోదైన కేవలం 48 గంటల్లోనే నిందితులను అదుపులోకి తీసుకోవడమే కాకుండా, చోరీకి గురైన సొత్తు మొత్తాన్ని నూటికి నూరు శాతం రికవరీ చేసి పోలీసుల దక్షతను మరోసారి నిరూపించారు.

అసలేం జరిగింది?

కర్నూలు ఏపీఎస్పీ రెండవ బెటాలియన్‌లో దోబీగా పనిచేస్తూ జీవనం సాగిస్తున్న చాకలి భారతి ఇంట్లో ఈ నెల 16న దొంగతనం జరిగింది. ఇంట్లో ఎవరూ లేని సమయం చూసి చొరబడిన దుండగులు 4 తులాల బంగారు ఆభరణాలు, రూ.45,000 నగదు, ఒక సెల్‌ఫోన్‌ను ఎత్తుకెళ్లారు. కష్టపడి సంపాదించుకున్న సొమ్ము పోవడంతో లబోదిబోమన్న బాధితురాలు ఈ నెల 22న నాల్గవ పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు



చేశారు. సీఐ మార్క్ దర్యాప్తు.. 48 గంటల్లోనే ఛేదన: బాధితురాలి ఫిర్యాదుపై కేసు నమోదు చేసిన నాల్గవ పట్టణ సీఐ బి.వి. విక్రమ సింహ ఈ చోరీని సవాలుగా తీసుకున్నారు. సాంకేతిక ఆధారాలు, స్థానిక నిఘాతో దర్యాప్తును వేగవంతం చేశారు. నేరస్తులు ఎవరైనా సరే వదిలిపెట్టే ప్రసక్తే లేదన్న రీతిలో గాలింపు చేపట్టి, మంగళవారం (నవంబర్ 24) మాధవనగర్‌కు చెందిన ఇద్దరు మైనర్ బాలురను (జువైనల్స్) అదుపులోకి తీసుకున్నారు.

స్వాధీనం చేసుకున్న సొత్తు వివరాలు: నిందితుల వద్ద నుండి దొంగిలించబడిన సొత్తు మొత్తాన్ని పోలీసులు రికవరీ చేశారు. ఇందులో:

2 తులాల బంగారు చైన్ (1)

అర తులం బంగారు చైన్ (1)

బంగారు కమ్మలు (1 జత), మాటీలు (1 జత)

చిన్నపిల్లల బంగారు కమ్మలు (1 జత)

రూ. 45,000 నగదు ఒక సెల్‌ఫోన్ ఉన్నాయి. కష్టజీవి కన్నీరు తుడిచి, అత్యంత వేగంగా కేసును ఛేదించి సొత్తును రికవరీ చేసిన సీఐ బి.వి. విక్రమ సింహ మరియు సిబ్బందిని ఉన్నతాధికారులతో పాటు స్థానికులు అభినందిస్తున్నారు.

Printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No :-9849499960,9059696959 Email id: Palleveluguneews9@gmail.com